ప్రజాశక్తి

మంగళవారం 4 జూన్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

కౌంటింగ్ సిబ్బంది
అప్రమత్తంగా వ్యవహరించాలి

- ఏజెంట్లు నిబంధనలకు లోబడి వ్యవహరించాలి..
- గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కౌంటింగ్ విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు నియమ నిబంధనలకు లోబడి వ్యవహరించాలని గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి కోరారు. సోమవారం గుంటూరు రేంజ్ ఐజి బాపట్ల ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్‌ల వద్ద భద్రత ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటుచేసిన బ్యారికేడ్స్ పరిశీలించి, లోపలికి వచ్చే ప్రతి సిబ్బందిని, అభ్యర్థులను, కౌంటింగ్ ఏజెంట్లను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే లోపలికి అనుమతించాలని తెలిపారు. మొబైల్ డిపాజిట్ సెంటర్‌ను, మీడియా ప్రతినిధులకు ఏర్పాటు చేసిన పాయింట్‌ను పరిశీలించారు. కౌంటింగ్ సమాచారం కోసం జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణ కొరకు ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను సందర్శించి, కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహించే సిబ్బంది అత్యంత వేగంగా స్పందించాలని సున్నితమైన అంశాలను త్వరితగతిన అధికారులకు తెలపాలని సూచించారు. అనంతరం కౌంటింగ్ సెంటర్ లోపలికి వెళ్లటానికి ఏర్పాటుచేసిన సూచిక బోర్డులను, గ్యాంగ్ వే లను పరిశీలించి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌కి పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూములను అక్కడ గార్డులు విధులు నిర్వహిస్తున్న విధానాన్ని, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను ▶ 2లో

ఓటరు తీర్పులో
నెగ్గేదెవరో.?

- నేడే ఫలితాలు విడుదల..
- ఓట్ల లెక్కింపునకు సర్వం సన్నద్ధం
- 8 గంటల నుంచి ప్రారంభం..
- మధ్యాహ్నానికే స్పష్టత

కౌంటింగ్ ఏజెంట్లకు సూచనలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

సార్వత్రిక ఎన్నికలు హోరాహోరీగా సాగాయి. గత నెల 13న ఓటర్లు తీర్పు ఇచ్చేశారు. తామెవరికి ఓటేశారనేది ఈవీఎం లలో నిక్షిప్తమై ఉంది. మంగళవారం వాటిని విడుదల చేయనున్నారు. అంటే ఓట్ల లెక్కింపునకు సర్వం సన్నద్ధం చేశారు. ఎనిమిది గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలుకానుంది. మధ్యాహ్నానికే పార్టీల భవితవ్యం తేలనుంది. అభ్యర్థులు ఎవరు గెలుస్తారో ఎవరు ఓడిపోతారో తేలనుంది. స్వల్ప మెజార్టీలు వస్తుంటే మాత్రం సాయంత్రం ఐదు గంటల తర్వాతే ఆఖరి ఫలితం తేలుతుందని భావిస్తున్నారు. ఇప్పటివరకూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్న సమయం కూడా రానే వచ్చింది. కొద్దిగంటల్లోనే అన్నీ తేలిపోతాయి. అందరి లెక్క కుదరనుంది. మెజార్టీ స్థానాలు గెలిచిన పార్టీ అధికారంలో కూర్చుంటుంది. ఐదేళ్లు పాలిస్తారు. ఇదంతా సహజంగా జరిగే ప్రక్రియే.. అయితే ఓటు కోసం రూ.కోట్లు కుమ్మరించారు. వీరంతా ఇప్పుడు ఉత్కంఠగా ఉన్నారు. డబ్బు కన్నా పరువు ప్రతిష్టలకే ప్రాధాన్యత ఉంటుంది. ఇంత ఖర్చుపెట్టినా గెలిచేది మాత్రం ఒక్కరే.. నియోజకవర్గానికి రూ.150 కోట్లకు పైగానే పెట్టారు. ఇప్పుడు అభ్యర్థులు అదే ధీమాతో గెలుపుపై ఉన్నారు. ఏజెంట్లను సిద్ధం చేశారు. ఎగ్జిట్‌పోల్స్ రెండు పార్టీల్లోనూ జోష్‌ను కలిగించాయి. పార్టీల వారీగా సంస్థలు మద్దతుగా నిలిచాయనే చర్చ సాగుతోంది. లెక్కింపు వరకూ రెండు శిబిరాల్లోనూ ధీమాను పెంచాయి. ఇక ఏదేమైనా జరిగిన వ్యవహారాలను కాసేపు అలా ఉంచితే ఇప్పుడు ఓటరు తీర్పు ఎలా ఉంటుందోనన్న ఉత్కంఠ అందరిలోనూ ఉంది. లెక్కింపు కోసం ఇప్పటివరకూ రోజుల తరబడి వేచి చూసిన జనం తెల్లారేసరికి 8 గంటలు ఎప్పుడు అవుతుందా? అని చూస్తున్నారు. అందరూ టీవీల వద్దనే ఉత్కంఠగా ▶ 2లో

'ఉపాధి' చట్టాన్ని కాపాడుకుందాం..

- వచ్చే ప్రభుత్వం ఈ చట్టానికి నిధులు పెంచాలి
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న వి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో సోమవారం ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా ఉపాధి హామీ చట్టం సాధించుకున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని కష్టజీవులకు వ్యవసాయ సీజన్ ముగిసిన తర్వాత ఎటువంటి పనులు లేక కరువు బారిన, వలసల బాటన పడుతున్నటువంటి స్థితిలో 'వారికి పనైనా చూపండి.. తిండి అయినా పెట్టండి..' అని వ్యవసాయ కార్మిక సంఘం దశాబ్దాలుగా అనేక పోరాటాలు సాగించిందని గుర్తు చేశారు. 2005లో వామపక్షాలు పార్లమెంటులో బలంగా ఉన్న సందర్భంలో ఆనాటి ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసి ఉపాధి హామీ చట్టాన్ని సాధించడం జరిగిందని తెలిపారు. ఈ చట్టం వచ్చాక గ్రామీణ పేదల కొనుగోలు శక్తి పెరిగిందని, జీవన ప్రమాణాలు కొద్దిగా మెరుగయ్యాయని తెలిపారు. గ్రామాల్లో పనులు లేక పట్టణాలకు వలస వచ్చిన పేదలకు కూడా పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే కేరళ, తమిళనాడు లాంటి రాష్ట్రంలో పట్టణ ఉపాధి హామీ చట్టం అమలు జరుగుతుందని గుర్తు చేశారు. దేశంలోని అనేకమంది మేధావులు ఉపాధి హామీ చట్టానికి ఏడాదికి రూ.రెండు లక్షల కోట్లు కేటాయిస్తే దేశ ఆర్థిక అభివృద్ధి మెరుగుపడుతుందని సూచించినా పాలకులకు పట్టకపోవడం విచారకరమని అన్నారు. రానున్న ఎన్నికల ఫలితాలతో ఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చినా ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి నిధులు పెంచడం ద్వారానే దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని అన్నారు. ప్రభుత్వాలు ఆ విధంగా స్పందించకపోతే వ్యవసాయ కార్మిక సంఘాలను కదిలించి ఉద్యమాలు చేయటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ భూములన్నీ కబ్జాకు గురవుతున్నాయని, పేదల చేతుల్లో ఉన్న భూములు కూడా పెత్తందారులు, రాజకీయ నాయకులు అక్రమంగా అడ్డగోలుగా ఆక్రమిస్తున్నారని అన్నారు. పేదలకు అనుకూలంగా ఉన్న చట్టాలు హక్కులను పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని దీనికి అడ్డుకట్ట వేసే విధంగా ప్రజా ఉద్యమాలు సాగాలని అన్నారు. సమావేశంలో జిల్లా సీనియర్ నాయకులు జాలా అంజయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కెజి.మస్తాన్, కంకణాల వెంకటేశ్వర్లు, గుమ్మా బాలనాగయ్య, బడుగు వెంకటేశ్వర్లు, పట్టపు ప్రకాశం, ఉబ్బా వెంకటేశ్వర్లు, పారాబత్తిన శ్రీను, శీలం ఆదినారాయణ, బడుగు జనార్ధన్, ఈదర సుబ్బారావు, పిల్లి కృష్ణ పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటుచేసిన కుర్చీలు, టేబుళ్లు

తొలి ఫలితం బాపట్లదే..

- చివరగా అద్దంకి ఫలితం వెలువడే అవకాశం
- ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలోని ఆరు శాసనసభ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో జరగనుంది. నియోజకవర్గాల వారీగా ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఓట్ల లెక్కింపు కోసం వేమూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 14 టేబుల్స్‌లో 17 రౌండ్లలో జరగనున్నాయి. బాపట్ల నియోజకవర్గంలో 14 టేబుల్స్ 15 రౌండ్లు, చీరాల నియోజకవర్గంలో 14 టేబుల్స్ 16 రౌండ్లు, పర్చూరు నియోజకవర్గంలో 14 టేబుల్స్ 22 రౌండ్లు, అద్దంకి నియోజకవర్గంలో 14 టేబుల్స్ 22 రౌండ్లు, రేపల్లె నియోజకవర్గంలో 14 టేబుల్స్ 19 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరగనుంది. జిల్లాలో మొదటి ఫలితం బాపట్లది కాగా ఆఖరు ఫలితం అద్దంకి నుంచి వెలువడనుంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో 14 ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఉండగా, 12 కేంద్రాలలో ఈవీఎం యంత్రాలు, మిగిలిన రెండు కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కిస్తారు. అఫీషియల్ కమ్యూనికేషన్, పబ్లిక్ కమ్యూనికేషన్, మీడియా సెంటర్ లను ఏర్పాటు చేశారు. కళాశాల ప్రవేశ ద్వారం నుంచి 100 మీటర్ల లోపు వాహనాలకు అనుమతి లేదు. అందరూ అక్కడి నుంచి నడిచి రావాల్సి ఉంటుంది. వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగ్ జోన్ సిద్ధం చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రాలు, స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌లు సోమవారం పరిశీలించారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు చెందిన స్ట్రాంగ్ రూముల భద్రత, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించారు. సీసీ కెమెరాల ఏర్పాటు, అధికారులు, పోటీలో ఉండే అభ్యర్థులు, వారి ఏజెంట్లు లోపలికి వెళ్లే మార్గాలకు సూచిక బోర్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు.

ముగిసిన శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-మార్కాపురం

వేసవి సెలవులు వృథా కాకుండా విద్యార్థులు ఆసక్తి కలిగిన రంగాల్లో శిక్షణ తీసుకోవడం మంచిదేనని తర్లుపాడు ఎంపిడిఒ బుర్రి చంద్రశేఖర్ అన్నారు. మార్కాపురంలోని జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో వేసవి సెలవుల్లో విద్యార్థుల ప్రయోజనం కోసం 'శ్రీ కోడి రామమూర్తి క్రీడా సాంస్కృతిక సేవా సంఘం' నెల రోజులుగా పలు రంగాల్లో నిర్వహించిన శిక్షణ తరగతులు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అతిథులకు కాలంగి శ్రీనివాసులు స్వాగతం పలుకగా సంస్థ అధ్యక్షులు పిన్నిక నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ బుర్రి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు, యువతకు వారికి నచ్చిన రంగాల్లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. మరో ముఖ్య అతిథి ఇఒపిఆర్‌డి బి బాలకృష్ణ మాట్లాడుతూ ఉచితంగా ఇలాంటి క్రీడా, నటన, నృత్యం నేర్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. సంస్థ చేపట్టిన ఇలాంటి శిక్షణ సమాజ బాగుకు దోహదపడుతుందన్నారు. తర్లుపాడు జడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం సుధాకర్, ప్రకాశం జిల్లా (శాప్) బాక్సింగ్ కోచ్ పాణ్యం వేణు, మార్కాపురం క్రీడా వికాస కేంద్ర నిర్వాహకులు, క్లాస్-1 కాంట్రాక్టర్ బి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడారు. తల్లిదండ్రులు ఏడాది ఆసాంతం విద్యార్థులపై చదవాలనే ఒత్తిడి మాత్రమే చేస్తున్నారని, క్రీడా వికాసంపై శ్రద్ధ చూపడం లేదని అన్నారు. వారికి ఆసక్తి కలిగిన రంగాల్లోనూ తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. డాక్టర్ ఎం మాధవరావు మాట్లాడుతూ శిశువు ఎదుగుదలకు క్రీడలు అవసరమని అన్నారు. చిన్నారులు వయసుతో నిమిత్తం లేకుండా ఇలాంటి శిక్షణ పొందడం మంచిదన్నారు. నృత్య శిక్షకురాలు కాలంగి లక్ష్మి ప్రియాంక మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన పట్టుదల తప్పకుండా ప్రతిభావంతులను చేస్తుందన్నారు. తరతరాల భారతీయ నృత్య విధానం ప్రపంచ దేశాలకు తలమానికం అన్నారు. పిన్నిక శివ యాదవ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇంటి నుంచి పెద్దరికపు పద్ధతులను పిల్లల్లలకు నేర్పాలన్నారు. శిక్షణలో రాణించిన వారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు రకాల పోటీలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

కౌంటింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉంచాలి

(మొదటిపేజీ తరువాయి)

పరిశీలించారు. అనంతరం రేంజ్ ఐజి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వాహించుట కొరకు అన్ని విధాలైన ఏర్పాట్లు చేశామని, కౌంటింగ్ లో పాల్గొనే అభ్యర్థులు ఏజెంట్ లు నియమ నిబంధనలకు లోబడి పోలీస్ వారి సూచనలను పాటించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలలలో ఉంటుందని ప్రజలు ఎవరు వీధులలోకి రాకూడదని, తమ నివాసాల వద్దనే సామాజిక మాధ్యమాల ద్వారా ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ సమయంలో అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, కౌంటింగ్ నేపథ్యంలో ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు గాని, కవ్వింపు చర్యలు గాని చేసి అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ , బాపట్ల డిఎస్పి మురళీకష్ణ , ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు తీర్పులో నెగ్గేదెవరో?

(మొదటిపేజీ తరువాయి)

గడిపేందుకు సిద్ధంగా ఉన్నారు. జాతీయ రహదారిపై ఇంజనీరింగ్ కాలేజీలో ఓట్లు లెక్కింపు జరుగుతుంది. ఎనిమిది నియోజకవర్గాల ఈవీఎంలనూ అక్కడే ఉంచారు. నియోజకవర్గాల వారీగా లెక్కింపునకు కేంద్రాలు ఏర్పాటు చేశారు. 16 నుంచి 22 రౌండ్లు వరకూ ఉంటాయని అంచనా. సంతనూతలపాడు తొలి ఫలితంగా ఉంటుందని చెబుతున్నారు. ముందుగా పోస్టల్‌బ్యాలెట్‌ను లెక్కిస్తారు. అనంతరం ఈవిఎంలను బయటకు తీసి లెక్కింపు ప్రక్రియను చేపడతారు. ఇక ఈ ఎన్నికల్లో 18,22,470 మంది ఓటర్లు ఉండగా.. 15,87,661 ఓట్లు పోలయ్యాయి. అసెంబ్లీ బరిలో140 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఒంగోలు పార్లమెంటుకు 25 మంది ఉన్నారు. ఎనిమిది నియోజకవర్గాలకు పార్టీల తరుపున ఏజెంట్లు 2400 మంది తేలారు. లెక్కించడానికి 1500 మంది సిబ్బందిని పెట్టారు. బందోబస్తుకు వెయ్యి మంది పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారు. జిల్లా ఎన్నికల అధికారి దినేష్‌కుమార్, ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ లెక్కింపు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టారు.

జిల్లా ఎస్సీ, ఎస్టీ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఉపాధ్యక్షులుగా..

మరియబాబు నియామకం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలం అమానుగుడిపాడు గ్రామానికి చెందిన మందా మరియబాబు సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ఎస్సీ, ఎస్టీ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఉపాధ్యక్షులుగా నియమించింది. ఈ మేరకు ఈ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు చేతులు మీదుగా సోమవారం నియమాక పత్రం అందుకున్నారు. మందా మరియబాబు జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో పది సంవత్సరాల నుంచి సార్డ్ ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్ సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఆ సంస్థ ఆధ్వర్యంలో అనే సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బాలల హక్కులు, రక్షణ, సంక్షేమం కోసం కృషి చేశారు. విద్య, వైద్యం, ఆరోగ్య రంగాల అభివృద్ధికి ఎంతో శ్రమించారు. కరోనా సమయంలో అనేక సహాయ సహకారాలు అందించారు. మరియబాబు సేవలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి బుల్లా రాజారావు జిల్లా ఎస్సీ, ఎస్టీ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా మరియబాబు మాట్లాడుతూ సార్డ్ సంస్థ ఆదేశాల మేరకు ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

CHANGE OF NAME

I, **ADI LAKSHMI** W/o Army No. **3407125W**, Rank: **HAV** Name : **YEKKALURI NARASIMHA RAO**, Village - KATHULAVANIPALLI, Post - Nallaguntla, Mandal - Komarole, District - - Prkasam, State - Andhra Pradesh, Pin - 523 369, have changed my name to (NEW NAME) **YEKKALURI ADILAKSHMI** vide affidavit dated 04-05-2024 Sworn before Notary SHAIK YASIN BASHA, GIDDALUR, PRAKASAM DISTRICT.

CHANGE OF NAME

I, **KANDRA RAJANI** (OLD NAME) W/o **Kandra Ravi**, R/o Flat no. 403 Rohini Siddeswari Residency, Sivaji Nagar, Mungamoori Donka, Ongole, Prakasam District, Pin no - - 523001, Andhra Pradesh, India, have changed myname to **KANDRA RAJITA KUMARI** (New Name) Hence forth I will be known as **KANDRA RAJITA KUMARI** Will be applicable for all purposes.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.పి.59/2022

గుడపురెడ్డి తిరుపతిరెడ్డి వగైరా ..... పిటీషనర్లు

వర్సెస్

కందుల సురేంద్రారెడ్డి వగైరా .... రెస్పాండెంట్లు

ఆర్2

కందుల నాగేంద్రారెడ్డి,
తండ్రి: లేట్ రమణారెడ్డి, టీచరు
నివాసం: 8వ వార్డు, గిద్దలూరు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

పై నెంబరు గల ఐ.పి.లో నీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ జారీ కాబడియుండలేదు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం తెలియజేయునది ఏమనగా తేదీ: 18-06-2024న ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనేది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

పోతిరెడ్డి బాలరంగారెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ ఒంగోలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 295/23

గంధం రమేష్‌బాబు ...వాది

వర్సెస్

పోకూరి పద్మనాభరావు .... ప్రతివాది

To

పోకూరి పద్మనాభరావు
S/o పెద్ద గురవయ్య ఏగురవయ్య
R/o డోర్ నెంబర్ 6-16, పెదచెర్లోపల్లి గ్రామం మరియు మండలం ప్రకాశం జిల్లా మరియు
R/o కలికివాయి గ్రామం సింగరాయకొండ మండలం ప్రకాశం జిల్లా

పై నెంబర్ దావా OS No:295/23 లో ప్రతివాది అయిన నీకు ఇందుమూలముగా తెలియ జేయునది ఏమనగా పై నెంబర్ దావా OS NO 95/23 లో నీ హాజరు నిమిత్తం తేదీ 25-06-2024 నకు వాయిదా వేసి ఉన్నారు కనుక ఆ రోజున ఉదయం గం 10:30 నిమిషాలకు కి పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల పై నెంబర్ దావా OS NO 295/23 ను నీ పరోక్షమున తీర్మానము చేయబడునని తెలియ పరచడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
పెండ్యాల శివహరి
అడ్వకేట్, ఒంగోలు

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, AT :: ADDANKI
EP : 4/22 SC No : 28/2011

Between :

M/s. Kapil Chit Funds Pvt. Ltd.
Addanki
Rep. by Its Asstantant Manager
... D.H.R.

V/S

Shaik Mahammad Gouse Basha
... J.D.R.

To,

Kavala Kuntla Daniel
S/o. Lakshmaiah Occ: Helper NSP Office, R/o. D.No. 13/23, New N.S.P. Colony, Kurichedu Post, Mandal. Prakasam District. Darsi (D.M.C).
...(JDR No. 2)

పై నెంబర్ E.P. లో 2వ J.D.R అయిన మీకు ఎన్ని పర్యాయంలు కోర్టు ద్వారా Order 21 Rule 22 C.P.C ప్రకారం నోటిసు పంపిన తీసుకోనందున శ్రీ కోర్టు వారు మీకు నోటిసు జారీచేయునిమిత్తం తేది **19.06.2024** కు వాయిదా వేసి మీకు నోటిసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచవలసినదిగా ఉత్తర్వులు యిచ్చియున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదినా ఉ॥ **10.30** గం॥లకు పై తెలిపిన కోర్టులో స్వయంగా గానీ లేదా ప్లీడరు ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపవలెను. లేని యెడల మీ పరోక్షమున పై కేసు విచారించి తీర్మానించబడును.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఇట్లు
పంచాగ్నుల ఉదయ్ భాస్కర్
అడ్వకేట్ / అద్దంకి, బాపట్ల జిల్లా
ఫోన్ నెం. 99480 97198

అద్దంకి,
10-05-2024

In the Court of the III[rd] Addl. District Judge : Nellore

A.S.No. 68 / 2022

Neeli Santhi Lakshmi - Appellant
Vs
Kutam Venkata Ramanamma - Respondent

Notice Respondent

Kutam Venkata Ramanamma,
W/o **Venkateswara Rao,**
C/o Gandla Subba Rao., Door No.2-1-382, Near Poleramma Temple, Gaddalagunta Palem, Near Lawyer Pet, Ongole, Prakasam District.

పై నెంబరు కేసులో అప్పిలెంట్ మీ మీద పై వారి కోర్టులో అప్పీలు దాఖలు చేసియున్నారు. సదరు అప్పీలులో మీకు నోటీసు నిమిత్తం **తే25-6-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఆకుల వెంకటేశ్వర్లు, బి.ఎ., బి.ఎల్.,
అప్పిలెంట్ తరపు న్యాయవాది, నెల్లూరు.

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

ఇ.ఎ. 13/22 ఇన్
ఇ.పి. 10/2020
ఇన్
ఓ.ఎస్. 125/2015

కేశన వెంకట సుధాకరరెడ్డి ..... పిటీషనర్/క్లయింట్

వర్సెస్

కొల్లా రోశయ్య వగైరా .... రెస్పాండెంట్స్/జె.డి.ఆర్స్

ఆర్3.

యత్తపు వెంకటరత్నం, భర్త: యోగిరెడ్డి
నివాసం: తూర్పు గంగవరం, తాల్లూరు మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

పై నెంబరు గల ఇ.ఎ.లో నీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ జారీ కాబడియుండలేదు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం తెలియజేయునది ఏమనగా తేదీ: 12-07-2024న ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై మీ ఆక్షేపణలుల తెలుపుకొనేది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

పోతిరెడ్డి బాలరంగారెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

హెచ్.ఎం.ఓ.పి.నెం:53/2023

ఏకుల శ్రీనివాసరెడ్డి ...... పిటీషనరు

వర్సెస్

ఏకుల నీలవేణి ..... రెస్పాండెంట్

టు,

ఏకుల నీలవేణి, భర్త: శ్రీనివాసరెడ్డి
తండ్రి: లేట్ శిద్ధారెడ్డి రామిరెడ్డి
అర్ధవీడు గ్రామం మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

నోటీసు

పై నెంబరు గల హెచ్.ఎం.ఓ.పి.లో నీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ జారీ కాబడియుండలేదు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం తెలియజేయునది ఏమనగా తేదీ: 18-06-2024న ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనేది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

పోతిరెడ్డి బాలరంగారెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి. 28/2022
ఇన్
ఓ.ఎస్. 130/2016

గ్రంధె వెంకటేశ్వర్లు ..... డి.హెచ్.ఆర్.

వర్సెస్

దుగ్గెంపూడివెంకటరెడ్డి (చనిపోయినందున వారసులు)
దుగ్గెంపూడి సరస్వ తమ్మ వగైరాలు ...... జె.డి.ఆర్స్

జె.డి.ఆర్-2

టు,

దుగ్గెంపూడి కాశిరెడ్డి, తండ్రి: వెంకటరెడ్డి
రామచంద్రకోట గ్రామం, పెద్దదోర్నాల మండలం,
ప్రకాశం జిల్లా.

పై ఇ.పి.లో డి.హెచ్.ఆర్.... జె.డి.ఆర్లైన మీ పైన బాకీ వసూలు నిమిత్తం కోర్టులో దాఖలు చేసినారు. తదుపరి సమన్ల కొరకు పై ఇ.పి. వస్తున్నది. 2వ జె.డి.ఆర్. అయిన దుగ్గెంపూడి కాశిరెడ్డి అనే నిన్ను వారసులుగా గుర్తించి నీకు సమన్లు పంపగా ముట్టలేదు. గమనించిన కోర్టు వారు ఆర్డర్ 21 రూల్ 22 నోటీసుకు ఆర్డర్ వేసినారు. ఆర్డర్ ప్రకారం 25-06-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు నీవు ప్రత్యక్షముగా లేదా పరోక్షంగా గానీ కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలసినదిగా ఉత్తర్వులు పాలించియున్నారు. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 25-06-2024

పైడిమర్రి రామచంద్ర
అడ్వకేట్, మార్కాపురం.

ప్రజాశక్తి 3
మంగళవారం 4 జూన్ 2024

గుర్తుతెలియని వాహనం ఢీకొని జింకలు మృతి

మృతిచెందిన జింకలు

ప్రజాశక్తి- పంగులూరు

గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ఘటనలో రెండు చుక్కల జింకలు మృతి చెందాయి. ఈ ఘటన పంగులూరు మండలం భగవాన్ రాజుపాలెం సమీపంలోని పెట్రోల్ బంకు ఎదుట జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ప్రాంతంలో కొండలు, సుబాబుల్ తోటలు ఉండటం వల్ల జింకలు తిరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదం గురించి హైవే పెట్రోలింగ్ సిబ్బంది వెంకటరామయ్య ఒంగోలు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. వేటపాలెం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వై. జాన్సన్ తన సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించారు. జింకల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. ముప్పవరం పశు వైద్యాధికారి డాక్టర్ మల్లేశ్వరి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం నాగరాజుపల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లో జింకల మృతదేహాలను పూడ్చిపెట్టారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జాన్సన్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సుబాబుల్ తోటలు ఎక్కువగా ఉండటం వల్ల చుక్కల జింకలు, దుప్పులు తిరుగుతున్నట్లు తెలిపారు. వాటికి ప్రజలు హాని చేయకుండా కాపాడాలని కోరారు. ఎవరైనా హాని తల పెడితే అటవీ హక్కుల చట్టం ప్రకారం వారికి కఠినంగా శిక్షిస్తారని

ఘర్షణలో యువకుడికి గాయాలు

ఘర్షణలో గాయపడిన కల్యాణ్

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మద్యం మత్తులో ఇద్దరు యువకులు ఘర్షణ పడ్డారు. చివరకూ ఓ యువకుడు మరో యువకుడి తలపై బీరు బాటిలల్లో తలపై కొట్టాడు. దీంతో ఆ యువకుడు తీవ్ర గాయాల య్యాయి. ఈ ఘటన మండల కేంద్రమైన మార్టూరులో సోమవారం చోటుచేసుకుంది. మార్టూరు అర్బన్ సిఐ రాజశేఖర్ రెడ్డి కథనం ప్రకారం.. స్థానిక కొణిదెన రోడ్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఇద్దరు యువకులు మద్యం తాగారు. అనంతరం వారి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో మార్టూరుకు చెందిన మస్తాన్ అనే యువకుడు కల్యాణ్ అనే వ్యక్తిపై బీరు బాటిల్‌తో తలపై కొట్టాడు. దీంతో కల్యాణ్ తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని 108 వాహనంలో మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స గుంటూరు సర్వజన సమగ్ర వైద్యశాలకు తరలించారు. సిఐ రాజశేఖర్ రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తూ చెరువులో పడి బాలుడు మృతి

మృతిచెందిన బాలుడు

ప్రజాశక్తి-కురిచేడు

గేదెల దాహార్తి తీర్చేందుకు వెళ్లి ప్రమాద వశాత్తు చెరువులో నీటి మునిగిన ఘటనలో ఓ బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని పడమర కాశీపురం గ్రామంలో చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... పడమర కాశీపురం గ్రామానికి చెందిన సాదం బంగారు (13) అనే బాలుడు తమ గేదెను మేత కోసం పొలం తోలుకెళ్లాడు. నీరు తాగించేందుకు మధ్యాహ్న సమయంలో గేదెలు చెరువు వద్దకు తోలుకెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు జారి చెరువులో పడిపోయాడు. ఈత రాకపోవడంతో ఊపిరి అందక మృతిచెందాడు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న గ్రామస్తులు, మృతుడి కుటుంబ సభ్యులు చెరువు వద్దకు వెళ్లి మృతదేహాన్ని బయటకు తీశాడు. కుమారుడి మృతదేహనిన తల్లి అంజమ్మ రోధించిన తీరు చూపరులను సైతం కంట తడి పెట్టించింది. సర్పంచి ప్రతినిధి సాదం నాసరయ్య, వైసిపి ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు ముక్తిపూడి కిరణ్‌బాబు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

ప్రజాశక్తి- జరుగుమల్లి

ఇసుక అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సహాయకులు దాడి చేసి సోమవారం పట్టుకున్నారు. అందిన వివరాల ప్రకారం.. పాలేరు నుంచి అనుమతులు లేకుండా టిప్పర్‌ను మండల పరిధిలోని చతుకుపాడు గ్రామ శివారు ప్రాంతంలో అధికారులు పట్టుకున్నారు. అయితే అక్రమార్కులు అధికారులను బెదిరించి ఇసుక తరలించేందుకు వచ్చిన మూడు ట్రాక్టర్లు, జెసిబిని తీసుకొని పరారీ అయ్యారు. గ్రామ విఆర్‌ఒను బెదిరించి కామేపల్లి గ్రామానికి చెందిన జెసిబి యజమాని పిడికిటి శ్రీనివాసులు, ట్రాక్టరు డ్రైవరు రావూరి రవి, టిప్పరు డ్రైవరు సింహ ఫణిపై చర్యలు తీసుకోవాలని జరుగుమల్లి స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆర్‌ఐ రమణయ్య తెలిపారు. అధికారులు స్వాధీనం చేసుకున్న టిప్పర్ పోలీసు స్టేషన్‌లో అప్పగించినట్లు ఆయన తెలిపారు.ఈ దాడుల్లో విఆర్‌ఒలు మధు, బొబ్బూరి శ్రీనివాసులు, చైతన్య, గ్రామ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

వైసిపి యర్రగొండపాలెం నియోజక అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని సుందర్‌నగర్‌లో చర్చిని సోమవారం సందర్శించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు సమన్వయం పాటించి కౌంటింగ్ ప్రశాంతంగా సాగేలా పోలీసులకు, ఎన్నికల సిబ్బందికి సహకరించాలని కోరారు.

పోలీసులకు సహకరించాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో పోలీసులకు, ఎన్నికల సిబ్బందికి ప్రజలందరూ సహకరించాలని వైసిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిములపు సురేష్, టిడిపి అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సోమవారం వేర్వేరు ప్రకటనల్లో కోరారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వైసిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు సమన్వయం పాటించాలని మంత్రి సురేష్ కోరారు. ప్రత్యేకంగా ఎన్నికల సిబ్బందికి పోలీసులకు సహకరించాలని కోరారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి గొడవలకు తావివ్వకుండా టిడిపి నాయకులు, కార్యకర్తలు సహకరించాలని ఎమ్మెల్యే స్వామి కోరారు. శాంతిభద్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రత్యేకంగా పోలీసులకు, ఎన్నికల సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాత శింగరాయకొండ శ్రీవరాహలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సుబ్రహ్మణ్యం, కార్యనిర్వాహణ అధికారి పి.కష్టవేణి ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. గత మూడు నెలల సమయంలో వచ్చిన ఆదాయాన్ని లెక్కించారు. రూ.2,15224 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా కొబ్బరికాయలు విక్రయించుకొనే హక్కుకు వేలం పాట నిర్వహించగా రూ. 1,53,000 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఇఒ కష్టవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పాముర్తి మాధవరావు, అర్చకులు ఉదయగిరి లక్ష్మీనరసింహాచార్యులు, ట్రస్ట్ బోర్డు మెంబర్ గోకరాజు పాపయ్యనాయుడు, సుబ్బారావు పాల్గొన్నారు.

దర్శిలో దుకాణాల మూత

ప్రజాశక్తి-దర్శి

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా పోలీసులు దుకాణాలను సోమవారం మధ్యాహ్నం నుంచి మూయించారు. ఎస్ఐ సుమన్, పోలీసులు వీధుల్లో తిరిగి దుకాణాలు మూయించారు.సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే దుకాణాలు మూయిస్తున్నట్లు సిఐ షమీవుల్లా తెలిపారు. కౌంటింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీలు, సభలు బాణాసంచా కాల్చడాన్ని కూడా నిషేధం చెప్పినట్లు ఆయన తెలిపారు.

సైకిల్ ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా అభ్యుదయ సమితి ఆధ్వర్యంలో సోమవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు తేళ్ల అరుణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం సైకిల్ వినియోగించాలన్నారుశారీరక దారుఢ్యానికి అది వ్యాయామంగా ఉపయోగపడు తుందన్నారు. ఈ ర్యాలీలో సంస్థ కోశాధికారి బీరం అరుణ, శక్తి సదన్ నిర్వహకులు కె.శాంతిలత, సిహెచ్.కనకదుర్గ, మలాన్, సుభాషిణి, అఖిల పాల్గొన్నారు.

ఇండియా కూటమి విజయం తథ్యం

ప్రజాశక్తి -కనిగిరి

ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ భారత ప్రధానిగా బాధ్యతలు చేపడతారని కాంగ్రెస్ పార్టీ కనిగిరి అసెంబ్లీ అభ్యర్థి దేవరపల్లి సుబ్బారెడ్డి తెలియజేశారు. ఇప్పటి వరకూ మోడీకి అనుకూలంగా ప్రకటించిన సర్వేలన్ని మోడీ సొంత సర్వేగా భావించవలసి ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఓటింగ్ శాతం పెరిగిన విషయంలో ఎలాంటి సందేహం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా బలపడుతుందన్నారు.

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

మాట్లాడుతున్న ఎస్ఐ సైదుబాబు

ప్రజాశక్తి -పామూరు

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని పామూరు ఎస్ఐ సైదుబాబు అన్నారు. పామూరు పట్టణంలో పోలీసులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం సుందరయ్య భవనం సెంటర్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఈనెల 4న ఎన్నికల కౌటింగ్ నేపథ్యంలో 5 వరకూ 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. బాణాసంచా కాల్చడం, ఊరేగింపులు నిషేధమని తెలిపారు. గెలిచినవారు ఓడిపోయిన వారిని అవమానంగా మాట్లాడిన, రెచ్చగొట్టినట్లు మాట్లాడినా వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

కొండపి : సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా మంగళవారం కొండపి నియోజక వర్గ పరిధిలోని కొండపి, పొన్నలూరు , మర్రిపూడి మండలాల్లోని అన్ని గ్రామాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కొండపి సిఐ పాండు రంగారావు తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు గుంపులు గుంపులుగా చేరరాదని తెలిపారు. బాణాసంచా కాల్చడం, వీధుల వెంట గెలుపు సంబరాలను చేసుకోవటం, రంగులు చల్లుకోవడం, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టడం పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. ప్రజలు పోలీసుల సూచనలను పాటించి పోలీస్ సిబ్బందికి సహకరించాలన్నారు. కొండెపి సర్కిల్ పరిధిలోని అన్ని వ్యాపార సంస్థలు, షాపులు స్వచ్ఛందంగా ఈనెల 3 నుంచి 5వ తేదీ ఉదయం వరకు మూసివేయాలని కోరారు.

కొత్తపట్నం : సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మంగళవారం 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్ఐ బి. సాంబశివరావు తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు గుంపులు, గుంపులుగా ఉండరాదన్నారు. బాణాసంచా కాల్చడం కానీ, వీధుల వెంట గెలుపు సంబరాలను చేసుకోవటం, రంగులు చల్లుకోవడం, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టడానిన పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉన్న నేపథ్యంలోమండలం పరిధిలోని అన్ని గ్రామాల్లోని వ్యాపార సంస్థలు, షాపులను స్వచ్ఛందంగా మూసివేయాలని ఎస్ఐ కోరారు.

చిన్నారుల గుర్తింపునకు సర్వే : ఎంఇఒ

సర్వేను పరిశీలిస్తున్న ఎంఇఒ శ్రీనివాసులు

ప్రజాశక్తి- పిసిపల్లి

మండలంలో ప్రత్యేక అవసరాలు కలిగిన 18 మంది చిన్నారులను గుర్తించినట్లు ఎంఇఒ తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులను గుర్తించేందుకు మండల పరిధిలోని గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను ఎంఇఒ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులను గుర్తించి ప్రత్యేక వసతులు కలిగిన ప్రభుత్వ పాఠశాల చేర్పించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు మండల పరిధిలోని గోపవరపు వారిపల్లిలో ప్రత్యేక పాఠశాల ఉన్నట్లు తెలిపారు. పాఠశాలకు రాలేని చిన్నారులకు ఇంటి వద్దనే బోధన అందిస్తారని తెలిపారు. గ్రామాల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఐఇడి టీచర్ నాగేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

200 రోజులు ఉపాధి పనులు కల్పించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించి రోజుకు రూ.600లకు పెంచి నూతనంగా ఏర్పడబోయే ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. మండలంలోని పెద్దపులివరు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న కూలీలతో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకం పనులు ప్రతి ఏటా మార్చి, ఏప్రిల్, మే నెలలో జరుగుతు ఉంటాయని, వేసవికాలంలో జరిగే ఈ పనులకు వేసవి అలవెన్సు పునరుద్ధరించాలని కోరారు. గతంలో అలవెన్స్‌లు కూలీలకు అందెవని అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం వీటిని రద్దు చేసిందన్నారు. దీంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే పునరుద్ధరించి కూలీలకు అందించాలని డిమాండ్ చేశారు. మండల స్థాయి అధికారులు కూడా వ్యవసాయ కూలీలు ఎక్కువగా ఏ గ్రామాల్లో ఉంటారో పరిశీలించి ఆ గ్రామాల్లో ఎక్కువ పని దినాలు లభించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పెదపులివర్రు పంచాయతీలో ఎక్కువ మంది కూలీలు ఉన్నారని అన్నారు. వారికి 3నుండి 4వారాలకు మించి పని లభించడం లేదని అన్నారు. పనితోపాటు వేతనం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో మాదిరి కూలీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. మంచినీరు, మజ్జిగ, టెంట్లు, వైద్య కిట్లు వంటివి సమకూర్చాలని కోరారు. పలుగు, పార, తట్టకు బిల్లులు చెల్లించేవారని, వీటిని తక్షణమే అమలులోకి తీసుకువచ్చి రెండు పూటలా ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కూలీ, పని కోసం ఐక్యంగా పోరాడాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జి సుధాకర్, నాయకులు మురుగుడు సత్యనారాయణ, జి నాగరాజు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం కూలీలతో మాట్లాడుతున్న టి కృష్ణమోహన్

హయ్యర్ పెన్షన్ వర్తింపజేయాలి

ఎపి రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గద్దె రవీంద్రరావు డిమాండ్

ప్రజాశక్తి - రేపల్లె

హయ్యర్ పెన్షన్‌పై పిఎఫ్ అధికారులు వెంటనే నిర్ణయం తీసుకొని కార్మికులకు మేలు చేయాలని ఎపి రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గద్దె రవీం ద్రరావు డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో హయ్యర్ పెన్షన్‌పై చర్చించారు. ఇపిఎఫ్ఓ -95 సుప్రీం కోర్టు తీర్పు పెన్షనర్లకు శరాఘాతంగా మారిందని అన్నారు. ఈ తీర్పు ద్వారా హయ్యర్ పెన్షన్ అమలు చేయకుండా అనేక సాకులు చూపించి కాలయాపన చేస్తున్నారని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఎపిఎస్ ఆర్టీసీలో రిటైర్డ్ ఉద్యోగులు, కార్మికులకు డిమాండ్ నోటీసు లు మార్చి 2024 నుండి ఎక్కువ సంఖ్యలో వస్తున్నాయని అన్నారు. అయితే ఈ మధ్యకాలంలో హైదరాబాద్ భర్కత్ పురా ఇపిఎఫ్ఓ అధికారులు విడుదల చేసిన లేఖ రిటైర్డ్ ఉద్యోగులను మరింత ఆందోళనలోకి నెట్టిందని అన్నారు. కొంత మందికి నోటీసులు అంది రూ.లక్షల విలువైన డీడీలు తీసి విజయవాడ ఆర్టీసీ పిఎఫ్ ట్రస్ట్ అధికారులకు పిఎఫ్ ఆఫీసులో జమ చేసి నెలలు అవుతున్నా ఇంతవరకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని అన్నారు. ఏప్రిల్ 30న భర్కత్‌పురా పిఎఫ్ ఆఫీస్ నుండి పంపిన లెటర్ ద్వారా ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులు 10డి ఫారంతో వేతన వివరాలు పంపాలని ఆర్టీసీ పీఎఫ్ అధికారులను ఆదేశించిందని అన్నారు. విజయవాడ పిఎఫ్ ఆఫీస్ అధికారులు తమ బాధ్యత ఏమీ లేనట్లు ఎంప్లాయిస్ ఇచ్చిన డీడీలను తిరిగి ఇచ్చేస్తున్నారని అన్నారు. కార్మికులకు సంబంధించిన సమాచారం, వేతన వివరాలు డిపోలో రాయించుకుని రమ్మంటూ గందరగోళానికి గురి చేస్తున్నారని అన్నారు. భర్కత్ పురా పీఎఫ్ కమిషనర్ ఏపూట ఏ ఆదేశాలు పంపుతారో ఏ కష్టాలు వస్తాయోనని రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. భర్కత్‌పురా కమిషనర్ ఆఫీసులో అధికారులు చిన్నచిన్న కొర్రీలతో భూతద్దంతో చూస్తూ ఎంప్లాయిస్‌కు సంబంధించిన పెన్షన్ రాకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. భర్కత్‌పురా కమిషనరేట్ బాధ్యతా రాహిత్యానికి నిదర్శనంగా ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి వృద్ధుల తాము ఉద్యమించనిదే పరిష్కారం కాదని అన్నారు. త్వరలో ఈ సమస్యపై ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె కోటేశ్వరరావు, కె గంగాధరరావు, జనరల్ సెక్రెటరీ కె శివశంకరరావు, రాష్ట్ర ఉప కార్యదర్శి పాల్గొన్నారు.

రిటైర్డు ఆర్టీసీ కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న గద్దె రవీంద్రరావు

మానవ తప్పిదాలతోనే పర్యావరణ ప్రమాదం

ప్రజాశక్తి - చీరాల

మానవ తప్పిదాల వలన పర్యావరణం కలుషితమై ప్రమాదకరంగా మారుతోందని జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా కోఆర్డినేటర్ పవని భాను చంద్రమూర్తి అన్నారు. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక శాఖా గ్రంధాలయంలో విజయవాడ రాష్ట్ర శాస్త్ర, సాంకేతిక మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గత 200ఏళ్లలో పారిశ్రామికీకరణ వలన, జనాభా పెరుగుదల కారణంగా పర్యావరణ సమతుల్యం కోల్పోవడమే కాకుండా గ్లోబల్ వార్మింగ్ పెరిగి తీవ్ర దుష్ప్రభావాలకు దారితీస్తోందని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల పాత్ర కీలకమైనదని అన్నారు. పర్యావరణాన్ని రక్షించేందుకు చేయవలసిన కర్తవ్యం మొక్కలు నాటడమేనని అన్నారు. చెట్లను సంరక్షించడం విద్యార్థులు అలవాటు చేసుకోవాలని సూచించారు. కాలుష్యాన్ని తగ్గించి ఆక్సిజన్ విడుదల చేసే చెట్ల గురించి అందరికీ తెలియజేయాలని అన్నారు. పాఠశాల విద్యార్థులకు చెట్ల వలన కలిగే ఉపయోగాలను విడమరచి చెప్పాలని అన్నారు. ఆహారం, ఇంధనం, ఔషధాలు, పారిశ్రామిక ముడి ఉత్పత్తులు వంటివి సమకూర్చే చెట్ల విశిష్టతను అర్థమయ్యే సామాన్య పదజాలంతో వివరించారు. పాఠశాలల్లో పార్కును పెంచి మొక్కలను నాటాలని అన్నారు. కాగిత వినియోగాన్ని సరైన క్రమంలో అలవాటు చేసుకోవాలని అన్నారు. కాగితానికి రెండు వైపులా రాయాలనీ, అదనంగా మార్జిన్లు, అనవసరమైన రాతలను మినహాయించాలని అన్నారు. కాగితం కన్నా ఇంటి దగ్గర చిత్తు పని, రివిజను, ప్రాక్టీసుకు నల్లబల్ల లేక పలకను ఉపయోగించాలని అన్నారు. పుట్టిన రోజు ఉత్సవాల్లో కాగితం ప్లేట్లను, కప్పులను మినహాయించాలని సూచించారు. ప్లాస్టిక్ సంచుల స్థానంలో ప్రత్యామ్నాయ మైన గుడ్డ సంచులను వినియోగం పట్ల అవగాహన పెంచాలని అన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. గ్రంథ పాలకురాలు డి ధనమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న పవని భానుచంద్రమూర్తి

చీరాలలో హై అలర్ట్

పోలీసు ఆంక్షలతో మూతబడ్డ దుకాణాలు

ప్రజాశక్తి - చీరాల

ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు చీరాల పట్టణంపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. పట్టణంలో రెండు డ్రోన్ల ద్వారా ఎప్పటి కప్పుడు పరిస్థితులను తెలుసుకుంటూ ఎలాంటి ఘర్షణలు జరగకుండా ముందస్తు చర్యగా 144 సెక్షన్ అమల్లో ఉంచారు. పట్టణంలో సోమవారం సాయంత్రం నుండి షాపులు మూసి వేయించారు. ఓట్ల లెక్కింపుకు ఒకరోజు ముందే పట్టణంలోని వీధులన్నీ నిర్మానుషంగా మారాయి. ఎస్పీ వకల్ జిందాల్ ఆదేశాల మేరకు కర్ఫ్యూ అమలు చేశారు. అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

సోమవారం సాయంత్రం నిర్మానుషంగా చీరాల పట్టణం

కాంగ్రెస్ నేత తిమ్మరాజు కన్నుమూత

ప్రజాశక్తి - బాపట్ల

తిమ్మరాజు కృష్ణమూర్తి (90)

కర్లపాలెం మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిమ్మరాజు కృష్ణమూర్తి (90) బాపట్ల ఎస్ఎన్‌పి అగ్రహారంలో సోమవారం కన్నుమూశారు. 50 ఏళ్ళుగా రైతు సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. కాంగ్రెస్‌లో కీలక నాయకుడిగా పనిచేశారు. కృష్ణమూర్తి మృతి పట్ల బాపట్ల ఎంఎల్ఎ కోన రఘుపతి, టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ, మాజీ ఎంఎల్ఎ చీరాల గోవర్ధనరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు, మోదుగుల బసవన్నారెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ పి సురేష్

తంగేడుమల్లిలో పోలీసు కవాతు

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఓట్ల లెక్కింపు సమీపిస్తున్న తరుణంలో మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన తంగేడుమల్లి, చవిటిపాలెం గ్రామాల్లో ఎస్ఐ పి సురేష్ ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీసులు సోమవారం కవాతు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నేర ప్రేరేపిత అంశాలను అణచివేసేందుకు ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తంగేడుమల్లి గ్రామంలో గ్రామస్తులతో ఎస్ఐ పి సురేష్ మాట్లాడుతూ గ్రామంలో విజయం సాధించిన అభ్యర్థుల వైపు బాణసంచాలు కాల్చడం నిషేధించామని అన్నారు. గ్రామంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున గ్రామంలో ఎక్కడ ప్రజలు గుంపులుగా ఉండరాదని అన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.

టిడిపి అభ్యర్థి కొండయ్య ను సత్కరిస్తున్న నేతలు

కొండయ్యకు సత్కారం

ప్రజాశక్తి - చీరాల

రియల్ ఎస్టేట్ రంగంలో ఆర్‌కె టౌన్‌షిప్‌ను 32ఏళ్లుగా ఎంతగానో ఆదరిస్తున్న కస్టమర్ దేవుళ్లు, రైతులు, మార్కెటింగ్ సిబ్బంది, క్షేత్ర సిబ్బంది, మిత్రులు, శ్రేయోభిలాషులు, తనను ఎంతగానో ప్రోత్సహించి ఇంజనీరింగ్ విద్యా సంస్థలు నెలకొల్పుడలో, సేవా దృక్పథంలో ప్రోత్సహించిన తమ కుటుంబానికి, శ్రేయోభిలాషులకు, రాజకీయ ఎదుగుదలకు నిత్యం వెంట ఉన్న ప్రజానీకానికి టిడిపి అభ్యర్థి ఎంఎం కొండయ్య ధన్యవాదాలు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో కొండయ్య కేక్ కట్ చేసి శుభాభినందనలు తెలిపారు. ఈసందర్భంగా కొండయ్య వ్యాపార సంస్థల సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించారు. వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు విజయవంతంగా నిర్వహించినట్లే ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధిలోనూ తనదైన శైలిలో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. కార్యక్రమంలో వడగ రాజా, అవ్వారు సాంబయ్య, పృధ్వి వెంకటేశ్వర్లు, తేలప్రోలు నాగేశ్వరావు, బోయిన శివరామకృష్ణ, సిద్ధి బుచ్చేశ్వరరావు, పొత్తూరు సుబ్బయ్య, పృధ్వి లలిత మోహన్, గొడుగుల రాంబాబు, బొగ్గుల పార్థసారథి, గుర్రం తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని గోపాలపురం మాజీ సర్పంచ్ యర్రా రాఘవయ్య కుమారుడు యర్రా మహేష్ ఇటీవల కిడ్నీ మార్పిడి చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ వెళ్లి పరామర్శించారు. కొరిశపాడు ఎస్సీ కాలనీలో గోగులమూడి అంజమ్మ దశ దినకు హాజరై వారి చిత్రపటానికి నివాళి అర్పించారు. స్థానిక టిడిపి నేతలు పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న అశోక్ బాబు

పుట్టినరోజు వేడుకల్లో అశోక్‌బాబు

ప్రజాశక్తి - వేమూరు

చుండూరు మండలం మున్నంగి వారిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఈమని కనకారెడ్డి మనుమడు నిత్విక్ పుట్టినరోజు వేడుకల్లో వైసీపీ అభ్యర్థి వరికుటి అశోక్ బాబు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. వేడుకల అనంతరం ఆయన వైసీపీ నాయకులతో కొద్దిసేపు ఎన్నికల ఫలితాలపై మాట్లాడారు. నేటి ఎన్నికల ఫలితాల్లో వైసీపీ ఘనవిజయం సాధిస్తుందనే ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎవరు గెలిచినా మెజార్టీ వందల్లోనే..

- నాగులుప్పలపాడు నియోజక వర్గంలో ఉత్కంఠ పోరు
- మెజార్టీపై పెద్దఎత్తున చర్చ

బిఎన్. విజయకుమార్ (టిడిపి)

మేరుగు నాగార్జున (వైసిపి)

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

సంతనూతలపాడు నియోజక వర్గంలో ఎవరు గెలిచినా మెజార్టీ వందల్లోనే ఉంటుందని పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. టిడిపి అభ్యర్థిగా బిఎన్. విజయకుమార్, వైసిపి అభ్యర్థిగా మేరుగు నాగార్జున పోటీలో ఉన్నారు. గెలుపుపై టిడిపి నాయకులు, వైసిపి నాయకులు ఎవరి వారే ధీమాగా ఉన్నారు. తక్కువ మెజార్టీతో నైనా తమ నాయకుడే గెలుస్తాడని తెలుగు తమ్ముళ్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో మొత్తం 12మంది అభ్యర్థులు పోటీల్లో ఉన్నారు. ప్రధాన పోటీ టిడిపి, వైసిపి మధ్యే నెలకొని ఉంది. నాగులుప్పలపాడు మండలంలో తమకు ఆరు మెజార్టీ వస్తుందని టిడిపి నాయకులు చెబుతున్నారు. విజయకుమార్ 2009లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించాడు. 2014, 2019లో టిడిపి తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. వరుసగా రెండు సార్లు ఓటమి చెందినందున సానుభూతి, ప్రభుత్వ వ్యతిరేక విధానాలు విజయకుమార్‌ను గెలిపిస్తాయని టిడిపి నాయకులు చెబుతున్నారు. జనసేన, బిజెపితో పొత్తు ఉన్నందున్న ఆ ఓట్లు కూడా కలిసి వస్తాయని వారు చెబుతున్నారు. వైసిపి అభ్యర్థి మేరుగు నాగార్జున నియోజక వర్గ ప్రజలు కొత్త కావడం, ఆ పార్టీలో వర్గపోరు తొలుత ఇబ్బందులకు గురయ్యారు. అనంతరం అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగారు. వైసిపి నాయకులు, కార్యకర్తలతో గ్రామాల్లో ప్రచారం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి జగన్‌కు ఉన్న ఆదరణ, మహిళలు ఓట్లు ఎక్కువగా తమకే అనుకూలంగా పడ్డాయని, ఈ నేపథ్యంలో మంత్రి నాగార్జున తప్పక విజయం సాధిస్తారని వైసిపి నాయకులు చెబుతున్నారు. వృద్ధులు, మహిళల ఓట్లు అధికంగా వైసిపి వైపు మొగ్గు చూపారని, అందువల్ల నాగార్జున తప్పక విజయం సాధిస్తారని వారు చెబుతున్నారు. విజయం ఎవరిని వరిస్తుందోనని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

- జిల్లాలో 144 సెక్షన్ అమలు
- ఎస్‌పి వకూల్ జిందాల్

సోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్‌పి వకూల్ జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో సోమవారం నుంచి ఎన్నికల కౌంటింగ్ ముగిసే వరకూ 144 సెక్షన్ అమలులో ఉంటుందని బాపట్ల ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. బాపట్ల పట్టణం, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల పరిసరాలు, కౌంటింగ్ కేంద్రాల వద్ద, పార్కింగ్ ప్రదేశాలలో ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను ఎస్‌పి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశాలలో నిర్వహించాల్సిన విధులు గురించి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశాలలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ నిమిత్త పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాలలో విధులు నిర్వహించే సిబ్బంది వరుస క్రమంలో వాహనాలను పార్కింగ్ చేయించాలన్నారు. లెక్కింపు కేంద్రానికి 500 మీటర్ల వెలుపల విధులు నిర్వహించే సిబ్బంది కౌంటింగ్ కేంద్రానికి వచ్చే అభ్యర్థులు, కార్యకర్తల, ప్రభుత్వ ఉద్యోగుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. హింసాత్మక ఘటనలకు, ఘర్షణలకు పాల్పడడానికి ఉపయోగించే ఆయుధాలు, వస్తువులువుంటే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి ఆ వాహనాన్ని సీజ్ చేయాలన్నారు. 200 మీటర్ల వెలుపల విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది వాహనాలను తనిఖీ చేసి కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లడానికి అనుమతి ఉన్న అభ్యర్థులు, ఏజంట్లు, ప్రభుత్వ ఉద్యోగుల మినహా ఇతరులు వాహనంలో వుంటే వారిని దించి అక్కడ నుంచి పంపించాలన్నారు. 100 మీటర్ల పరిధికి వెలుపల విధులు నిర్వహించే వారు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలను కౌంటింగ్ కేంద్రం వైపు అనుమతించరాదన్నారు. వారికి కేటాయించిన ప్రదేశాలలో పార్కింగ్ చేసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రవేశ ద్వారం వద్ద తనిఖీ చేసే వారు గుర్తింపు కార్డు, ఫాం 18ను క్షుణంగా తనిఖీ చేయాలని, వాటిలో ఏ ఒక్కటి లేకపోయినా అనుమతించవద్దని సూచించారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రాల వద్ద, చుట్టుపక్కల ప్రదేశాలలో, పార్కింగ్ ప్రదేశాలలో, బాపట్ల పట్టణంలో మొత్తం సుమారు 600 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 1500 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్దకు అనుమతి వున్న వివిధ పార్టీల అభ్యర్థులు, వారి ఏజెంట్లు మాత్రమే రావాలని, కార్యకర్తలను, ఇతరులను వెంట తీసుకుని రాకూడదన్నారు. కౌంటింగ్ కేంద్రానికి చేరుకునే ముందు 500 మీటర్ల వద్ద, 200 మీటర్ల వద్ద, 100 మీటర్ల పరిధిలో వాహన తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.. కౌంటింగ్ కేంద్ర ప్రవేశ ద్వారం నుంచి 100 మీటర్ల పరిధిలో వాహనాలను అనుమతించబడవన్నారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఉంటే వాటిని క్లాక్ రూమ్‌లో డిపాజిట్ చేయాలన్నారు. నియోజకవర్గాల వారీగా గ్యాంగ్ వేలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా, ఏవరైనా ఘర్షణలకు, అల్లర్లకు పాల్పడితే అలాంటి వారిపై తక్షణం చర్యలు తీసుకునేందుకు జిల్లా వ్యాప్తంగా 95, పికెట్లు, 43 మొబైల్ పెట్రోలింగ్ బందాలు, 32 క్విక్ రియాక్షన్ టీమ్‌లు, 6 స్ట్రైకింగ్ పార్టీలు, 3 స్పెషల్ స్ట్రైకింగ్ పార్టీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 5 డ్రోన్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి టి.పి.విఠలేశ్వర్ , బాపట్ల డిఎస్పీ మురళీకష్ణ , ఇతర పోలీస్ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

షటిల్ ఆడుతున్న మంత్రి సురేష్

షటిల్ ఆడిన మంత్రి సురేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో వైసిపి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శింగరాయకొండలోని తన క్యాంపు కార్యాలయానికి సోమవారం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆట విడుపుగా శింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఇండోర్ స్టేడియంలో షటిల్ ఆడి సరదాగా గడిపారు. ఆరోగ్యం బాగాలేక ఇటీవల ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్నాడు. ఈ క్రమంలోనే మంత్రి సురేష్ షటిల్ ఆడి అందరితో సరదాగా గడిపాం

డ్రాయింగ్‌లో చిన్నారులకు శిక్షణ

చిన్నారులకు శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయుడు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులకు పలు విషయాలు నేర్పించారు. సిహెచ్.సుధాకర్‌రావు పుస్తక పఠనం చేయించారు. టి.రవీంద్ర డ్రాయింగ్ క్లాస్‌లో చిత్రాలు గీయటం నేర్పించారు. కాశీవిశ్వనాథ్ ధ్యానం పిరమిడ్ అధ్యాపకులు పిల్లలతో 20 నిమిషాల పాటు మెడిటేషన్ చేయించారు. యస్.షిర్డీ సాయిరాం పిల్లలకు మ్యాథ్స్ బ్రెయిన్ టీజర్స్ మరియు మ్యాథ్స్ లాజిక్ ప్రాబ్లమ్స్ నందు శిక్షణ ఇచ్చారు. మంచికంటి వేంకటేశ్వరరెడ్డి పిల్లలకు కథలు చెప్పి, వారి చేత సొంతంగా కథలు చెప్పించారు. దాసరి లక్ష్మీప్రసాద్ మ్యూజికల్ డ్యాన్స్ నేర్పించారు. టి.శ్రీనివాసరావు యోగాలో పలు ఆసనాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మీ, ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, డి. సందీప్, పి.ఇమ్మానుయేలు, యస్.అనిల్‌బాబు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న దద్దాల నారాయణ దంపతులు

దద్దాల దంపతుల పూజలు

ప్రజాశక్తి-సిఎస్‌పురం

వైసిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, ఆయన సతీమణి మంజుభార్గవి శ్రీ భైరవేశ్వరస్వామిని, త్రిముఖ దుర్గాదేవి అమ్మవారిని, నగరేశ్వర స్వామిని సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తొలుత ఆలయ చైర్మన్ శ్రీ సిద్దు రమణారెడ్డి, వెంకటరెడ్డి ఆధ్వర్యంలో దద్దాల దంపతులుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు అభిషేకం పూజలు, కుంకుమార్చన పూజలు చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, సిద్దు వెంకటరెడ్డి,ఎ.కొత్తపల్లి వైస్ సర్పంచి ఇమామ్ సాహెబ్, ట్రస్ట్ బోర్డు మెంబర్ గంధం వెంకటాద్రి, బసిరెడ్డివెంకటసుబ్బారెడ్డి, అర్చక బందం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

భైరవకోనలో డాక్టర్ ఉగ్ర పూజలు

ప్రజాశక్తి-సి.ఎస్.పురం

టిడిపి కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి భైరవకోనను సోమవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత జలపాతం వీక్షించారు. ఆనంతరం త్రిముఖ దుర్గా అమ్మవారు, కాల భైరవుడు, శివలింగాలను దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణ కుంభంతో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆటయ కమిటీ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు బి.వెంగయ్య, నాగిశెట్టి చిన్నమాలకొండయ్య, బొబ్బురి రమేష్, పి.రవికుమార్, పి.మల్యాద్రి పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న గొట్టిపాటి లక్ష్మి దంపతులు

గొట్టిపాటి లక్ష్మి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-దర్శి

టిడిపి దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే అభర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త లలిత సాగర్ శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి గుడిని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత కోటప్పకొండ వెళ్లి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ టిడిపి నాయకులు, కార్యకర్తలు సహకరించాలన్నారు.

ప్రశాంత వాతావరణమే ధ్యేయం

ఎన్నికల ఫలితాల వేళ అందరూ సంయమనం పాటించాలి: మార్కాపురం డిఎస్‌పి బాలసుందరరావు

మార్కాపురం డిఎస్‌పి బాలసుందరరావు, యర్రగొండపాలెంలో మూతపడిన వ్యాపార దుకాణాలు

ప్రజాశక్తి-మార్కాపురం

ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణానికి సహకరించాలని మార్కాపురం డిఎస్‌పి ఎం బాలసుందరరావు సోమవారం విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉదయం నుంచి ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఇంటి వద్దనే ఉండే విధంగా వీలు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. మార్కాపురం సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు, వ్యాపారస్తులు, వివిధ పార్టీల శ్రేణులు సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో సంయమనం పాటించాలని, ఎటువంటి అల్లర్లకు తావులేకుండా ఉండేందుకు స్వచ్ఛందంగా పనులను వాయిదా వేసుకోవాలని కోరారు. సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ బందోబస్తు విస్తృతంగా చేపట్టినట్లు తెలిపారు. మొబైల్ వాహనాలు డ్రోన్ కెమెరాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా పోలీస్ వారికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గిద్దలూరు అర్బన్ సిఐ సోమయ్య

గిద్దలూరు: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా గిద్దలూరు పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పట్టణంలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని అర్బన్ సీఐ సోమయ్య తెలిపారు. గిద్దలూరు పట్టణమంతా సీసీ కెమెరా నిఘాలో ఉన్నదని, ప్రజలు ఇద్దరు ముగ్గురికి మంచి గుంపులుగా ఉండరాదని అన్నారు. జూన్ 3వ తేదీ రాత్రి నుంచి 4వ తేదీ రాత్రి వరకు గిద్దలూరు పట్టణంలో రెస్టారెంట్లు కానీ, హోటళ్ళు, లాడ్జీలు అన్నీ మూసివేయాలని, పట్టణంలో ఎక్కడ గాని బహిరంగ భోజనాలు కానీ, సంబరాలు చేసుకోవడం వంటివి చేయొద్దని తెలిపారు. అలాగే లాడ్జిల్లో, కళ్యాణ మండపాల్లో వేరే ప్రాంతాలకు చెందిన వ్యక్తులు కానీ, అపరిచిత వ్యక్తులకు కానీ ఆశ్రయం ఇవ్వకూడదని అన్నారు. ఎవరైనా రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం కానీ, బాణాసంచాలు కాల్చడం కానీ చేయరాదని అన్నారు. ఎవరైనా పోలీస్ ఉత్తర్వులు ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని రౌడీషీట్స్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు.

యర్రగొండపాలెం: యర్రగొండపాలెం పట్టణంలో జిల్లా అదనపు ఎస్పీ అశోక్‌బాబు ఆధ్వర్యంలో సిఐ రాములు నాయక్ సోమవారం 144 సెక్షన్ అమలు చేశారు. వర్తక వ్యాపార సంస్థలన్నిటినీ మూయించారు. ప్రధాన రహదారిలో నలుగురు కంటే ఎక్కువగా తిరగకుండా చెదరగొట్టారు. కొత్త వ్యక్తుల సంచారం జరగకుండా ఎప్పుటికప్పుడు సమాచారం సేకరించారు. ఈ సందర్భంగా సిఐ రాములు నాయక్ మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ సాయంత్రం వరకు యర్రగొండపాలెం పట్టణంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ప్రజలు గుంపులుగా తిరగరాదని చెప్పారు. సాధ్యమైనంత వరకు ఇళ్లకే పరిమితం కావాలన్నారు. అత్యవసర సమయంలోనే బయటకు రావాలన్నారు. ర్యాలీలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. బాణాసంచా కాల్చకూడదని చెప్పారు. కొత్త వ్యక్తులు సంచరిస్తే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. పెట్రోల్ బంకుల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుదర్శన్‌తో పాటు ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొమరోలు: ఈ నెల 4వ తేదీ మంగళవారం జరిగే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణంలో 144వ సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని గిద్దలూరు సీఐ ప్రసాద్ సోమవారం తెలిపారు. కాబట్టి నలుగురు అంతకంటే ఎక్కువగా ఎక్కడా గుమికూడి ఉండరాదని అన్నారు. కొమరోలు గ్రామమంతా పోలీస్ నిఘాలో ఉందని అన్నారు. లాడ్జిల్లో, కళ్యాణ మండపాల్లో వేరే ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఉండరాదని అన్నారు. జూన్ 6వ తేదీ వరకు ఎటువంటి ఉత్సవాలు కానీ, సంబరాలు కాని చేసేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎవరైనా రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం కానీ, బాణాసంచాలు కాల్చడం కానీ చేయరాదని అన్నారు. పోలీస్ వారి ఉత్తర్వులు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రౌడీషీట్ తెరుస్తామని హెచ్చరించారు.

కొనకనమిట్ల ఎస్ఐ మాధవరావు

కొనకనమిట్ల: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ మంగళవారం జరుగుతున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా కొనకనమిట్లలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని ఎస్ఐ కె మాధవరావు తెలిపారు. నలుగురు అంతకంటే ఎక్కువగా ఎక్కడా గుమిగుడి ఉండరాదని అన్నారు. కొనకనమిట్ల మండలమంతా సీసీ కెమెరా నిఘాలో ఉందని అన్నారు. జూన్ 3వ తేదీ రాత్రి నుంచి 4వ తేదీ రాత్రి వరకు కొనకనమిట్ల మండల రెస్టారెంట్లు, హోటళ్లు అన్నీ మూసివేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎక్కడా బహిరంగ భోజనాలు కానీ, సంబరాలు కానీ చేయరాదని అన్నారు. జూన్ 6వ తేదీ వరకు ఎలాంటి ఉత్సవాలు కానీ, సంబరాలు కాని చేసేందుకు అనుమతి లేదని అన్నారు. ఎవరైనా రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం కానీ, బాణాసంచాలు కాల్చడం కానీ చేయరాదని అన్నారు. పోలీస్ వారి ఉత్తర్వులు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

మాగుంట శ్రీనివాసులరెడ్డిని కలిసిన బీఎన్ విజయ్‌కుమార్

మాగుంటను కలిసిన బీఎన్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఒంగోలు రామనగర్‌లో సోమవారం ఒంగోలు పార్లమెంట్ టీడీపీ కూటమి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్ విజయ్‌కుమార్ కలిశారు. మాగుంట నివాసంలో ఆయనను బిఎన్ మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఆయన వెంట పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

గొడవలకు వెళ్లొద్దు

ప్రజా తీర్పును గౌరవించాలి: అన్నా, కందుల

ప్రజాశక్తి-మార్కాపురం

ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడుతాయని, ఈ సందర్భంగా ఎవ్వరూ ఎలాంటి గొడవలకు వెళ్లొద్దని, స్నేహపూర్వకంగా మెలగాలని వైసిపి అభ్యర్థి అన్నా వెంకటరాంబాబు, టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి వేర్వేరు ప్రకటనల్లో సోమవారం తమ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా తీర్పును అందరమూ గౌరవించాల్సిందేనని వారు తమ ప్రకటనల్లో పేర్కొన్నారు.

త్రిపురాంతకంలోని ఆలయంలో ఎరిక్షన్‌బాబు

ఆలయాల్లో ఎరిక్షన్ బాబు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకంలోని త్రిపురాంతకేశ్వర, బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయంలో సోమవారం టిడిపి యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా టీడీపీ భారీ మెజారిటీతో గెలవాలని కోరుతూ పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు ఎరిక్షన్‌బాబుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వలరాజు, కోటయ్య, తోటా మహేష్ నాయుడు, పయ్యావుల ప్రసాద్, అడుసుమల్లి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వీట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అనాథలకు స్వీట్లు పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని, తాటిపర్తి చంద్రశేఖర్ ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎంపిగా గెలవాలని కోరుతూ వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ సెక్రటరీ పల్లె జాన్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలోని సన్‌జో సేవాలయంలో ఆశ్రయం పొందుతున్న అనాథలకు సోమవారం స్వీట్లు పంపిణీ చేశారు. పాస్టర్ చేత ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మార్కాపురం డివిజన్ పరిధిలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ప్రవేశానికి నూతన దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మార్కాపురం సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అరుణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్‌లోని 6 మండలాల్లో 13 వసతి గృహాలు నడుస్తున్నాయని అన్నారు. వాటిలో ప్రీమెట్రిక్ వసతి గృహాలు ఏడు, బాలికల వసతి గృహాలు మూడు మొత్తం 10 ప్రీమెట్రిక్ వసతి గృహాలలో మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు నూతన దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి జూనియర్ కళాశాలకు చెందిన వసతి గృహాలను ప్రారంభించామని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం, రెండో సంవత్సరంలో ప్రవేశించిన విద్యార్థులకు పోస్టుమెట్రిక్ వసతి గృహాల్లో అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. అడ్మిషన్లు కావాల్సిన విద్యార్థులు తమ తల్లిదండ్రులతో సంబంధిత ధ్రువీకరణ పత్రాలను తీసుకొని ఎర్రగొండపాలెం, త్రిపురాంతకం, పెద్దారవీడు, వైడిపాడు, దోర్నాల, గజ్జలకొండ, మార్కాపురం సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహ అధికారులను సంప్రదించి వసతి గృహాల్లో ప్రవేశాలు పొందాలని సూచించారు. 2023-24 విద్యా సంవత్సరానికి సహాయ సాంఘిక సంక్షేమ శాఖ మార్కాపురం వసతి గృహంలో 144 మంది పదో తరగతి పరీక్షలు హాజరు కాగా 131 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ప్రవేశ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలి

కౌలు రైతు సంఘం మండల అధ్యక్షులు మండ్ల చంద్రపాల్

ప్రజాశక్తి-కొమరోలు

మండలంలో కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లేకపోయినా 90శాతం సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలు, పంటల విత్తనాలు ఇవ్వాలని కౌలు రైతు సంఘం మండల అధ్యక్షుడు మండ్ల చంద్రపాల్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ మారిన వ్యవసాయ పరిస్థితుల్లో 80శాతం భూములలో కౌలు రైతులే పంటలు పండిస్తున్నారని అన్నారు. సాగుదారుల్లో 70శాతం కౌలురైతులే ఉన్నారని, వీరందరికీ కౌలు గుర్తింపు కార్డులు లేకపోయినా సెల్ఫ్ డిక్లరేషన్‌తో ప్రతి కౌలు రైతుకు 90శాతం సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలు, అన్ని రకాల పంట విత్తనాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డులు సకాలంలో జారీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కౌలు రైతులందరికీ కౌలు గుర్తింపు కార్డులు జారీచేయాలని కోరారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లేవనే పేరుతో పచ్చిరొట్ట విత్తనాలు, అన్ని రకాల పంటల విత్తనాలు అందించకుండా తిరస్కరించడం సరైంది కాదన్నారు. వరి వంగడాలు ఇంతవరకు ఆర్‌బికేలలో అందుబాటులో లేవని, వెంటనే నాణ్యత కలిగిన వరి వంగడాలను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం కౌలు రైతులకు అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ యంత్ర పరికరాలు, పురుగు మందులు 90 శాతం సబ్సిడీతో అందించి ఆదుకోవాలని మండ్ల చంద్రపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

యోహాను సంస్మరణలో బీఎన్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

స్థానిక క్రిస్టియన్ పాలేనికి చెందిన టిడిపి నేత వంకాయలపాటి కోటేశ్వరావు తండ్రి యోహాను సంస్మరణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సంతనూతలపాడు నియోజవర్గ టిడిపి ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్ విజయకుమార్ పాల్గొని యోహాను చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏ స్వాములు, టిడిపి మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, టిడిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కే గోపికృష్ణ, టిడిపి నాయకులు బొడ్డు శంకర్, చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, ఎన్ ఝాన్సీ, కే పద్మ, కే శ్రీలత, వి అంకంశెట్టి, సిహెచ్ వెంకటసుబ్బయ్య, కే కోటేశ్వరరావు, బాబురావు, వి కోటేశ్వరరావు, పాలపర్తి శీను, ఏ అశోక్, బిజెపి నాయకులు సంకె సుబ్బారావు, దుంపా కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యోహాను సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న బిఎన్ విజయకుమార్

ఫలితాలకు మరికొన్ని గంటలే సమయం

• గెలుపు ఓటములపై ఉత్కంఠ • ప్రధాన పార్టీల్లో నరాలు తెగే టెన్షన్ • బాపట్ల పార్లమెంట్‌తో సహా ఆరు అసెంబ్లీల ఓట్ల లెక్కింపు

ప్రజాశక్తి - బాపట్ల

గెలుపు ఓటములపై ఉత్కంఠ. ఫలితాలకు మరికొన్ని గంటలే సమయం. ప్రధాన పార్టీల్లో నెలకొన్న నరాలు తెగే టెన్షన్. మంగళవారం మధ్యాహ్నానికే ఫలితాలు వెలువడే అవకాశం. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు, బాపట్ల లోక్ సభ నియోజకవర్గ ఓట్ల లెక్కింపుకు బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్ బాషా స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఒక్కో రౌండ్లో ఓట్ల లెక్కింపు కోసం 14 బల్లలు ఏర్పాటు చేశారు. ఒక్కో రౌండ్లో 14పోలింగ్ బూత్లకు సంబంధించిన ఈవీఎంల ఓట్లు లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. జిల్లాలో తక్కువ ఓట్లు, పోలింగ్ బూతులు ఉన్న బాపట్ల అసెంబ్లీ ఓట్ల లెక్కింపు ముందుగా పూర్తయ్యి తొలి ఫలితం వెలువడనుంది. అధికంగా పోలింగ్ బూతులు, అత్యధిక ఓట్లు ఉన్న అద్దంకి అసెంబ్లీ ఎన్నికల ఫలితం చివరిగా ప్రకటించనున్నారు. మే 13న పోలింగ్ ముగిసిన వెంటనే ఈవీఎంలను బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు తరలించి భద్రపర్చి పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. బాపట్ల లోక్ సభతో పాటు ఆరు అసెంబ్లీలకు వేర్వేరుగా ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రధాన భవనంలో బాపట్ల లోక్ సభ, బాపట్ల, పర్చూరు, వేమూరు, రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్లు లెక్కించనున్నారు. సివిల్, మెకానికల్ ఇంజినీరింగ్ బ్లాక్ భవనంలో చీరాల, పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు చేశారు. లెక్కింపు కేంద్రంలో 18 బల్లలు ఏర్పాటు చేయగా 14 బల్లల్లో 14 పోలింగ్ బూతుల ఈవీఎంల ఓట్లు లెక్కిస్తారు. మిగిలిన నాలుగు బల్లల్లో పోస్టల్ బ్యాలెట్, సర్వీసు ఓట్లు లెక్కించనున్నారు. జూన్ 4న ఉదయం 8 గంటలకు తొలుత పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుతో ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుంది. అయితే పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు మాత్రం ఈవీఎంలలో ఓట్లు లెక్కింపు పూర్తయ్యాకే పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాలను ప్రకటిస్తారు. అదే సమయంలో ఈవీఎంలలో ఓట్లు లెక్కింపును ప్రారంభిస్తారు. బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో 202 పోలింగ్ బూతులు ఉన్నాయి. రౌండుకు 14పోలింగ్ బూతుల చొప్పున ఓట్లు లెక్కిస్తారు. మొత్తం 15 రౌండ్లలో ఎన్నికల ఫలితం వెలువడ నుంది. ప్రతి రౌండ్ ఓట్ల లెక్కింపుకు అరగంట సమయం పడుతుంది. తక్కువ పోలింగ్ బూత్లు, ఓట్లు ఉండటం వల్ల తొలి ఫలితం బాపట్ల నుంచి వెలువడ నుంది. చీరాల అసెంబ్లీ నియోజకవర్గంలో 218 పోలింగ్ బూతులు ఉన్నాయి. మొత్తం 16 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తవుతుంది. ఓట్ల లెక్కింపులో రెండో ఫలితం చీరాల నుంచి వస్తుంది. వేమూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 233 పోలింగ్ బూతులు ఉన్నాయి. 17 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరిగి మూడో ఫలితం వేమూరు నుంచి వెలువడ నుంది. రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గంలో 264 పోలింగ్ బూతులు ఉన్నాయి. రౌండుకు 14 పోలింగ్ బూతుల చొప్పున మొత్తం 264 పోలింగ్ కేంద్రాల్లో ఓట్లను 19రౌండ్లలో లెక్కిస్తారు. జిల్లాలో నాలుగో ఫలితం రేపల్లె నుంచి వస్తుంది. పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 295 పోలింగ్ బూతులు ఉండగా మొత్తం 22 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరుగనుంది. పర్చూరు నుంచి అయిదో ఫలితం వస్తుంది. అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధికంగా 298 పోలింగ్ బూతులు ఉన్నాయి. మొత్తం 22 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తిచేస్తారు. ఎక్కువ పోలింగ్ బూత్లు, ఓట్లు ఉండటం వల్ల అద్దంకి ఎన్నికల ఫలితం చివరిగా వెలువడుతుంది. బాపట్ల లోక్ సభ పరిధిలో జిల్లాలోని వేమూరు, రేపల్లె, బాపట్ల, పర్చూరు, అద్దంకి, చీరాల అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు ప్రకాశం జిల్లా సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గం ఉంది. లోక్ సభ ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తారు. సంతనూతలపాడుకు సంబంధించిన లెక్కింపు ఒంగోలు సమీపంలోని రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో చేస్తారు. మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంపీ అభ్యర్థులకు పోలైన ఓట్లను కలిపి ఎన్నికల ఫలితాలను రీటర్నింగ్ అధికారి, కలెక్టర్ రంజిత్ బాషా ప్రకటిస్తారు. ఈవీఎంలలో ఓట్లు లెక్కింపు పూర్తయ్యాక పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాలు చివర్లో ప్రకటిస్తారు. అయితే బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో 2వేల5వందల పోస్టల్ బ్యాలెట్ల ఫలితాలు ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల గెలుపునకు కీలకంగా మారనున్నాయి.

అభ్యర్థులకు దడ పుట్టిస్తున్న ఫలితాలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

పర్చూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు, వైసిపి అభ్యర్థి యడం బాలాజీ పోటీలో తలపడ్డారు. వీరిలో గెలుపు ఎవరిదన్న దానిపై రెండు వైపుల పలువురు పందాలు కాచారు. రూ.కోట్లకుపైగా పందాలు కాశరన్న ప్రచారం జరిగింది. మండలంలోని ఒక్క కొణికి గ్రామంలో దాదాపు రూ.40లక్షలు ఇరువురు అభ్యర్థుల గెలుపోటములపై పందేలు జోరుగా జరిగాయి. కొద్ది మంది రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వస్తుందని, మరికొందరు టిడిపి అధికారంలోకి వస్తుందని పందేలు పెట్టుకున్నారు. టిడిపి అభ్యర్థి ఏలూరు సాంబశివరావు మూడోసారి విజయం సాధిస్తారని రూ.ఒక లక్షల ఇస్తే వైసిపి రూ.2లక్షలు ఇస్తామంటూ అంటే ఒకటికి రెండు రూపాయలు బెట్టింగ్ పెట్టినట్లు సమాచారం. కొణికి గ్రామంలోనే ఇరు పార్టీలపై పందేల జోరుగా సాగటం చర్చనీయాంశమైంది. ఎవరికి వారు కార్యకర్తలతో పాటు అభ్యర్థులు గెలుపుపై దీమా వ్యక్తం చేస్తున్నారు. ఏలూరు సాంబశివరావు గతంలో డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరావు పై 1200 ఓట్ల తేడాతో గెలిచారు. ఈ విడత ఎన్నికల్లో దగ్గుబాటి వైసిపికి దూరంగా ఉన్నారు. దగ్గుబాటి దూరమైన అనంతరం అప్పటి వరకు టిడిపిలో ఉన్న రామనాధంబాబును మళ్ళీ వైసీపీలోకి తీసుకుని ఇన్చార్జిగా నియమించారు. ఎన్నికలు సమీపించిన తర్వాత రామనాదంను తొలగించి చీరాల మాజీ ఎంఎల్ఎ ఆమంచి కృష్ణమోహన్‌కు ఇంచార్జి బాధ్యతలు వైసిపి అధిష్టానం అప్పజెప్పింది. అయితే ఆమంచి కృష్ణమోహన్ అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కోవటమే కాకుండా వైసిపిలో రెండు వర్గాలుగా విడిపోయి పార్టీకి నష్టం ఏర్పడింది. ఓట్ల తొలగింప విషయంలో ఆమంచి గ్రామాల్లో వర్గ కుంపటి రాజేశారనే ఆరోపణలు వచ్చాయి. మూడుసార్లు బిఎల్ఎలు, కార్యకర్తలు, అధికారులను ఉపయోగించి ఓట్ల తొలగింపుకు ఫారం 7 ద్వారా చేపట్టారు. ఈ విషయంలో టిడిపి కార్యకర్తలు ఆయా గ్రామాల్లో సౌమ్యంగా ఉండి చట్టపరంగా అధికారులను సంప్రదించి తమ ఓట్లు కాపాడుకునే పని చేశారు. దీనికి తోడు ఎంఎల్ఎ ఏలూరు సాంబశివరావు కోర్టును ఆశ్రయించి చట్టపరంగా ఓట్లు కాపాడుకున్నారు. ఈ విషయాలపై ఆమంచికి ప్రజల్లో వ్యతిరేకత ఉండటంతో మళ్లీ పర్చూరు వైసిపి ఇన్చార్జిగా ఆమంనిని తొలగించి యడం బాలాజీకి ఆగమేఘాల మీద వైసిపి ఇన్చార్జిగా నియమించి వైసీపీ అభ్యర్థిగా రంగంలో నిలబెట్టారు. బాలాజీ వాదాస్పందం కాకపోయినప్పటికీ ఆమంచి కాలంలో చేసిన పనులు, వర్గ పోరు ఆయనకు తలనొప్పిగా మారాయి. దీనికి తోడు రాజధాని విషయం, టిడిపి సూపర్ సిక్స్ పథకాలు, ల్యాండ్ టైటిల్ లింగ్ చట్టంతోపాటు, టిడిపి, జనసేన, బిజెపి కలిసి కూటమిగా పోటీ చేయటంతో టిడిపికి సానుకూలంగా ఉనట్లు సమాచారం. కాపు ఓట్లు అధికంగా ఉండగా వాటిలో కనీసం 7వేలైనా టీడీపీకి పోలై ఉంటాయన్న ధీమా టిడిపి వర్గం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అనుకూలతతో టిడిపి అభ్యర్థి ఏలూరు సాంబశివరావు మంచి మెజార్టీ సాధించవచ్చనే ధీమాతో పందేలు కాస్తున్నారు. వైసీపీ అభ్యర్థి యడం బాలాజీ నియోజకవర్గంలో పర్యటించిన మొదట్లో కన్నా ఎన్నికలు సమీపించే కొద్దీ ఆయా వర్గాల సమీకరణ తనకు అనుకూలంగా ఉందని, సంక్షేమ పథకాలు గట్టిగా పని చేశాయని, తన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. 3నుంచి 4వేల మెజార్టీతో తనే గెలుస్తానని వైసిపి కార్యకర్తలకు భరోసా ఇచ్చినట్లు సమాచారం. దీనికి తోడు ఆయన సామాజిక వర్గం ఓట్లు పార్టీ ప్రమేయం లేకుండా తనకు పడ్డాయన్న ఆలోచన వైసీపీ వర్గం నాయకులు వ్యక్తం చేస్తున్నారు. ఎవరి ధీమా వారికి ఉన్నప్పటికీ పందెం కాసిన పందెం రాయుళ్ల గుండెల్లో ఎన్నికల ఫలితాలు దడ పుట్టిస్తున్నాయి. ఎవరికి ఎంత మెజారిటీ వస్తుందో నేటి ఫలితాలు తేల్చనున్నాయి.

లెక్కింపు ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

సమావేశంలో సాయి బబా

బాపట్లలో జరగనున్న ఓట్ల లెక్కింపులో ఉండే ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా సూచించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ఫలితాల్లో ఓడిపోతున్నామన్న భయంతో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఏజెంట్లు అరాచకాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, వాటిని సమర్థవంతంగా, న్యాయబద్ధంగా ఎదుర్కొనేందుకు టిడిపి ఏజెంట్లు సన్నద్ధం కావాలని అన్నారు. ఓటమి భయంతో పోస్టల్ బ్యాలెట్లపై ఎన్నికల కమిషన్ నిర్ణయాత్మక చర్యను కూడా తప్పుపడుతూ వైసిపి కోర్టు మెట్లు ఎక్కిందని, దీని పట్ల ఓడిపోతున్నామన్న భయం వైసీపీలో స్పష్టంగా కనబడుతుందని అన్నారు. ఎన్నికల ఫలితాలపై టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అధిక మెజార్టీ సాధిస్తామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎడ్ల జయశీలరావు, జంగం సాంసంన్, బుజ్జి, టైలర్ నాగేశ్వరరావు, మాణిక్యరావు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - పంగులూరు

జూన్ 4న ఎన్నికల లెక్కింపు జరుగుతున్నందున అద్దంకి సర్కిల్ పరిధిలోని జె పంగులూరు, మేదరమెట్ల, కోరిశపాడు పోలీసు స్టేషన్ల పరిధిలో 144 సెక్షన్‌ను విధించినట్లు సీఐ శివరామ కృష్ణారెడ్డి తెలిపారు. 30 పోలీసు యాక్టు అమలులో ఉందని అన్నారు. సీసీ కెమెరాల నిఘా ఉందని తెలిపారు. జూన్ 3న రాత్రి నుండి 4 రాత్రి వరకు రెస్టారెంట్లు, హెూటల్స్, లాడ్జీలన్ని మూసివేయాలని చెప్పారు. ఎక్కడైనా బహిరంగ భోజనాలు గానీ, సంబరాలు గాని చేయరాదని చెప్పారు. లాడ్జిల్లో, కళ్యాణ మండపాల్లో ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఎవరు ఉండరాదని అన్నారు. జూన్ 6వరకు సంబరాలు చేయటానికి అనుమతి లేదని చెప్పారు. అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకొని, రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని హెచ్చరించారు.

కొల్లూరు : 4న ఓట్ల లెక్కింపు ఉన్నందున సోమవారం నుండి 5వ వరకు 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎక్కువ మంది గుమిగూడవద్దని అన్నారు. ఎటువంటి షాపులు, బడ్డీ కొట్లు, టిఫిన్ షాపులు, హెూటల్స్ తీయవద్దని అన్నారు. బాణసంచా, ఫైర్ క్రాకర్స్‌కు అనుమతి లేదని అన్నారు. మైకులు, డీజెలు, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని అన్నారు. అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అద్దంకి : ఓట్ల లెక్కింపు నేపథ్యంలో 144 సెక్షన్ అమల్లో ఉందని సిఐ కృష్ణయ్య తెలిపారు. సోమవారం సాయంత్రం 5గంటల నుండి దుకాణాలు మూసి వేయించారు. లెక్కింపు జరిగే సమయాల్లో అవసరమైతే తప్ప బయటికి రాకూడదని సూచించారు. బుధవారం సాయంత్రం 5గంటల వరకు 30 పోలీసు యాక్ట్, 144 సెక్షన్ అమల్లో ఉన్నందున నలుగురి కంటే ఎక్కువ గుమికూడవద్దని అన్నారు. అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాంనగర్ నుండి భవాని సెంటర్ వరకు దుకాణాలు మూసి వేయించారు. అత్యవసరమైన మెడికల్ షాపులు, నిత్యవసర దుకాణాలు ఉపయోగించుకోవచ్చని అన్నారు.

షాపులు మూయిస్తున్న సిఐ శ్రీనివాసులు

పోలీసుల ఆధీనంలో బాపట్ల

ప్రజాశక్తి బాపట్ల

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా సోమవారం మధ్యాహ్నం నుండే బాపట్లలో డిఎస్పి మురళీకృష్ణ ఆధ్వర్యంలో సిఐలు శ్రీనివాసులు, శ్రీహరి, హజరత్ బాబు పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది షాపులు మూయించారు. పోలీసులకు సహకరించాలని మైఖల ద్వారా ప్రచారం చేశారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, సోషల్ మీడియాలో హద్దు మీరి పోస్టులు చేసినా కఠిన చర్యలు ఉంటాయని డిఎస్‌పి మురళీకృష్ణ అన్నారు. జిల్లాలో ఆరు నియోజకవర్గాల అభ్యర్థులు, ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు నిబంధనలు పాటించాలని చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలో అల్లర్లు సృష్టించాలని చూసినా, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన సహించేది లేదన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉందని చెప్పారు. రోడ్లపై ప్రజలు గుమిగూడినా, దాడులకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న సూపర్డెంట్ సుభాషిని

పొగాకు వాడితే ప్రాణాంతకం

ప్రజాశక్తి - చీరాల

పొగాకు వాడకం ఎంతో ప్రాణాంతకమని, క్యాన్సర్, గుండె పోటుకు కారకమై కుటుంబాలు చిన్న భిన్నం అవుతున్నాయని ఏరియా వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సుభాషిణి అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక ఏరియా వైద్యశాల్లో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ, నినాదాలు చేశారు. ఆసుపత్రి ప్రాంగణంలో పొగ తాగకూడదని చెప్పారు. ఎవరైనా అతిక్రమిస్తే కఠినంగా శిక్షించాలని కోరారు. ఆర్ఎంఓ డాక్టర్ హరిబాబు, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ పృధ్వి, డాక్టర్ రవిప్రకాష్, డాక్టర్ దినేష్, డాక్టర్ లక్ష్మి నారాయణ, డాక్టర్ కోటినాగిరెడ్డి, పొగాకు నియంత్రణ జిల్లా అధికారి బి రమేష్ పాల్గొన్నారు.

విగ్రహ దాత శ్రీనివాసరావును సత్కరిస్తున్న కమిటి సభ్యులు

ఏలూరికి ఘన సన్మానం

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక వై జంక్షన్లోని శ్రీ అభయాంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఏలూరు సాంబశివరావు పూజలు చేశారు. అనంతరం ఆయనతో పాటు విగ్రహ దాత ఎన్ఆర్ఐ చిమట శ్రీనివాసరావును కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అన్నదానం చేశారు. కమిటీ అధ్యక్షులు కోట హరిప్రసాద్, కటారి సురేంద్ర, ఆలా అనిల్ కుమార్, తులసి భువనేశ్వరరావు, తులసి శివనాగేశ్వరరావు, తులసి అప్పారావు, రంగిశెట్టి ఆంజనేయులు, గడ్డిపాటి శ్రీనివాసరావు, కొరిటాల సురేష్, లగడపాటి శంకర్ పాల్గొన్నారు.

అప్పారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాశక్తి సిబ్బంది

ప్రజాశక్తి ఎడిషన్ మాజీ ఇన్‌ఛార్జి

పాణకల అప్పారావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజాశక్తి దినపత్రిక ఒంగోలు ఎడిషన్ మాజీ ఇన్‌ఛార్జి, సీనియర్ జర్నలిస్టు పాణకల అప్పారావు 7వ వర్ధంతి సందర్భంగా ఏడుగుండ్లపాడులోని సంస్థ కార్యాలయంలో ఆయనకు సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు బ్యూరో ఇన్‌ఛార్జి ఎస్‌వి.బ్రహ్మం అధ్యక్షత వహించారు. జనరల్ మేనేజర్ ఎంఎల్‌వి.ప్రసాదరావు మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక అభివృద్ధిలో అప్పారావు కీలకపాత్ర పోషించారని చెప్పారు. సీనియర్ జర్నలిస్టుగా జిల్లాలో ప్రజల సమస్యలను వెలికితీసి.. వాటి పరిష్కారానికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. జర్నలిస్టులకు వృత్తిపరమైన శిక్షణ ఇచ్చి.. పలువురికి స్ఫూర్తిగా నిలిచారని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డెస్క్ ఇన్‌ఛార్జి తారకరామారావు, సర్క్యులేషన్ ఇన్ ఛార్జి ఎ.బ్రహ్మయ్య, సబ్‌ఎడిటర్లు శ్రీనివాస్, శ్యాం, మిషన్ సెక్షన్ ఇన్‌ఛార్జి ఖాద్రి పాల్గొన్నారు.

ఘర్షణలకు పాల్పడితే

కఠిన చర్యలు

ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్ తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా 4, 5 తేదీలలో జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. నలుగురు కంటే ఎక్కువగా గుంపులు గుంపులుగా తిరగడం కూడదని, ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎవరూ గొడవలు పడకూడదన్నారు. రాజకీయ నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటించాలని ఎస్‌పి కోరారు. ఘర్షణలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి హెచ్చరించారు.

నేడు ఓట్ల లెక్కింపు

తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సార్వత్రిక ఎన్నికల్లో బాపట్ల జిల్లాలో ఉన్న ఆరు నియోజకవర్గాల్లో 85.15 శాతం పోలింగ్ నమోదు అయింది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో 80 శాతం పైగా పోలింగ్ కావడం గమనార్హం. జిల్లాలో పురుష ఓటర్లు 6,29,794 మంది ఉండగా మహిళా ఓటర్లు 6,61,841 మంది మొత్తంగా 12,91,716 ఓటర్లు ఉన్నారు. వీరిలో 5,38,548 పురుష ఓటర్లు, 5,61,358 మంది మహిళా ఓటర్లు, ఇతరులు 38 మంది మొత్తంగా 10,99,944 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీటితో పాటు జిల్లా లో పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్ ఓట్లు 17,805కి గానూ.. 16,767 ఓట్లు పోల్ అయ్యాయి. జిల్లా పోలింగ్ శాతం 85.15 అయ్యింది.

నియోజకవర్గం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	బూత్‌లు	లెక్కింపు రౌండ్లు
వేమూరు	1,97,458	1,72,666	233	17
రేపల్లే	2,27,232	1,87,673	264	19
బాపట్ల	1,90,925	1,58,500	202	15
పర్చూరు	2,29,333	2,00,264	295	22
అద్దంకి	2,44,057	2,15,375	298	22
చీరాల	2,02,711	1,67,466	218	16

కేటాయించిన ప్రదేశాలలోనే

వాహనాలను పార్కింగ్ చేయాలి..

ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపుకు వస్తున్న పార్టీల అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు వారికి కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సూచించారు. ఎన్నికల కౌంటింగ్ రోజు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వద్దకు వచ్చే కౌంటింగ్ ఏజెంట్లు, వివిధ పార్టీల అభ్యర్థులకు, ప్రభుత్వ ఉద్యోగుల వాహనాలను పార్కింగ్ చేసుకోవడానికి అనువైన స్థలాలను సిద్ధం చేసి ఉంచడం జరిగిందన్నారు. ఎవరికి కేటాయించిన ప్రదేశంలో వారి వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని ఎస్పీ తెలిపారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రవేశ ద్వారానికి 100 మీటర్ల దూరంలో ఏర్పాటుచేసిన బ్యారిగేట్స్ వద్ద అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ కేంద్రం వద్ద విధులు నిర్వహించడానికి వచ్చే ప్రభుత్వ ఉద్యోగులు వారి వాహనం నుంచి దిగి కౌంటింగ్ కేంద్రాలలోకి వెళ్ళాలని, వారు వచ్చిన వాహనాన్ని వారికి సూచించిన ప్రదేశాలలో పార్కింగ్ చేసుకోవాలని తెలిపారు.

వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన ప్రదేశాలు

- కౌంటింగ్ కేంద్రానికి వచ్చే అభ్యర్థులందరు వారి వాహనాలను కమ్మ కళ్యాణమండపం ప్రక్కన, దాని ఎదురుగా ఉన్న రెండు ప్రదేశాలలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలి.
- కౌంటింగ్ కేంద్రానికి వచ్చే అధికారులకు, సిబ్బందికి (పోలీసు, రెవెన్యూ ఇతర ప్రభుత్వ అధికారులు) విలియం బూత్ కాలేజీ వద్ద పార్కింగ్ ప్రదేశం కేటాయించడం జరిగింది.
- చీరాల,పర్చూరు,అద్దంకి వైపు నుండి వచ్చు టిడిపి, మిత్ర పక్షాల ఏజెంట్ లకు, ఇండిపెండెంట్ ఏజెంట్లకు చీరాల రోడ్డు(జాతీయ రహదారి-216)లోని వై-జంక్షన్ సమీపంలో రాయల్ మెరైన్ వద్ద వాహనాలను పార్కింగ్ చేసుకోవాలి.
- పర్చూరు, చీరాల, అద్దంకి వైపు నుండి వచ్చు వై.యస్.ఆర్.సి.పి ఏజెంట్లకు, ఇండిపెండెంట్ ఏజెంట్లకు వెదుళ్ళపల్లి బ్రిడ్జ్ వద్ద గల బదిరుల పాఠశాలలో గల ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలి.
- పర్చూరు, చీరాల, అద్దంకి వైపు నుండి వచ్చు కాంగ్రెస్ పార్టీ, మిత్ర పక్షాలకు, ఇండిపెండెంట్ ఏజెంట్లకు చీరాల రోడ్డులోని వై-జంక్షన్ వద్ద రాయల్ మెరైన్ కంపెనీ ఎదురుగా గల ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలి.
- రేపల్లె, వేమూరు, బాపట్ల వైపు నుండి వచ్చు టిడిపి, మిత్ర పక్షాల ఏజెంట్లు, ఇండిపెండెంట్ ఏజెంట్లు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వెనుక వైపు సుబ్బారెడ్డి పాలెం రోడ్ వద్ద గల ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలి.
- వేమూరు, బాపట్ల,రేపల్లె వైపు నుండి వచ్చు వై.యస్.ఆర్.సి.పి ఏజెంట్లకు జాతీయ రహదారి-216 నుండి నాగేంద్రపురం వెళ్ళే రోడ్డు ప్రక్కన గల ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలి.
- రేపల్లె, వేమూరు, బాపట్ల వైపు నుండి వచ్చు కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు, ఇండిపెండెంట్ ఏజెంట్లకు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వెనుక వైపు సుబ్బారెడ్డిపాలెం రోడ్ ప్రక్కన గల ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలి.
- ద్విచక్ర వాహనాలపై వచ్చే అధికారులు, ఏజెంట్లు అందరూ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల పక్కన 100 మీటర్ల పరిధి నుండి 200 మీటర్ల వరకు ఉన్న రోడ్డు మార్జిన్‌లో పార్కింగ్ చేసుకోవాలని ఎస్పీ సూచించారు.

వేసవి సెలవులను...

సద్వినియోగం చేసుకోవడం మంచి పరిణామం

ప్రజాశక్తి-మార్కాపురం

వేసవి సెలవులు వృథాకాకుండా విద్యార్థులు ఆసక్తి కలిగిన రంగాల్లో శిక్షణ తీసుకోవడం మంచిదేనని తర్లుపాడు ఎంపిడిఒ బుర్రి చంద్రశేఖర్ అన్నారు. మార్కాపురంలోని జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో వేసవి సెలవుల్లో విద్యార్థుల ప్రయోజనం కోసం 'శ్రీ కోడి రామమూర్తి క్రీడా సాంస్కృతిక సేవా సంఘం' నెల రోజులుగా నిర్వహించిన పలు రంగాల్లో శిక్షణ తరగతులు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అతిథులకు కాలంగి శ్రీనివాసులు స్వాగతం పలుకగా సంస్థ అధ్యక్షులు పిన్నిక నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ బుర్రి చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు, యువతకు వారికి నచ్చిన రంగాల్లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. మరో ముఖ్యఅతిథి, ఇఒపిఆర్‌ఆర్‌డి బి.బాలక్రిష్ణ మాట్లాడుతూ ఉచితంగా ఇలాంటి క్రీడా, నటన, నృత్యం నేర్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. సంస్థ చేపట్టిన ఇలాంటి శిక్షణ సమాజం బాగుకు దోహదపడుతుందన్నారు. తర్లుపాడు జడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.సుధాకర్, ప్రకాశం జిల్లా (శాప్) బాక్సింగ్ కోచ్ పాణ్యం వేణు, మార్కాపురం క్రీడా వికాస కేంద్ర నిర్వాహకులు, క్లాస్-1 కాంట్రాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడారు. తల్లిదండ్రులు ఏడాది ఆసాంతం విద్యార్థులపై చదవాలనే ఒత్తిడి మాత్రమే చేస్తున్నారని, క్రీడా వికాసంపై శ్రద్ధ చూపడం లేదన్నారు. వారికి ఆసక్తి కలిగిన రంగాల్లోనూ తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. డాక్టర్ ఎం.మాధవరావు మాట్లాడుతూ శిశువు ఎదుగుదలకు క్రీడలు అవసరమన్నారు. నృత్య శిక్షకురాలు కాలంగి లక్ష్మీప్రియాంక మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన పట్టుదల ప్రతిభావంతులను తప్పకుండా చేస్తుందన్నారు. తరతరాల భారతీయ నృత్య విధానం ప్రపంచ దేశాలకు తలమానికమన్నారు. కార్యక్రమంలో పిన్నిక శివయాదవ్ పాల్గొన్నారు. శిక్షణలో రాణించిన వారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పలు రకాల పోటీలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

కౌంటింగ్‌కు

సహకరించండి

దామచర్ల జనార్ధనరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ సహకరించాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులందరూ శాంతియుత ఎన్నికలకు సహకరించాలని కోరారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పోలీసులు, అధికారులకు సహకరించి ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ పూర్తి అయ్యేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

144 సెక్షన్ పటిష్టంగా అమలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో జూన్ 3న సోమవారం సాయంత్రం ఐదు గంటల నుండి జూన్ 4వ తేదీ రాత్రి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసే వరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ పటిష్టంగా అమలులో ఉంటుందని, నిబంధనలు మీరి ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో జిల్లాలో ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా పోలీసు అధికారులు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలుపరుస్తున్నారు. దీనిలో భాగంగా అత్యవసర సేవలు మినహా ఇతర వాణిజ్య సముదాయాలు, దుకాణాలు, హెూటళ్లు, రెస్టారెంట్లు, వ్యాపార సముదాయాలను పోలీస్ అధికారులు మూయించి వేస్తున్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉన్నదని, ప్రజలందరూ దీన్ని గుర్తుంచుకుని సహకరించాలని తెలిపారు. ఎక్కడ కూడా నలుగురు వ్యక్తులకు మించి గుమికూడి ఉండరాదని, నియోజకవర్గ కేంద్రాలలో, అభ్యర్థుల నివాసాల వద్ద, పార్టీల కార్యాలయాల వద్ద గుంపులు గుంపులుగా ఉండరాదని తెలిపారు. అత్యవసర సేవలు మినహా వ్యాపారాలు, వాణిజ్య సముదాయాలు నిర్వహించరాదని పోలీస్ వారికి పూర్తిగా సహకరించాలని, జిల్లావ్యాప్తంగా ముమ్మరంగా పోలీస్ బలగాలు మోహరించి ఉన్నాయని, అల్లరి మూకలను గుర్తించడానికి డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నారని, నిబంధనలు మీరి ప్రవర్తించే వారి మీద కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని తెలిపారు. కౌంటింగ్ ముగిసి, ఫలితాలు వచ్చేవరకు ప్రజలందరు తమ నివాసాల వద్దనే ఉండి టీవీ ఛానెల్స్, సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం తెలుసుకోవాలని సూచించారు. ఎన్నికల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, సభలు, సమావేశాలు నిర్వహించడానికి వీలులేదన్నారు. బాణాసంచా కాల్చడానికి ఎలాంటి అనుమతి లేదని, ఎవరైనా 144 సెక్షన్ నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

వ్యాపార సముదాయాలను మూయించిన పోలీసులు

గస్తీలో పోలీసులు